నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
సోమవారం సెప్టెంబర్ 18, 2023 www.navatelangana.com



బాలానగర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడిగా బోడ జానంపేట యాదయ్య

నవతెలంగాణ -బాలానగర్.

బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన బోడ జానంపేట యాదయ్యను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియమించడంతో ఆదివారం మండల రజక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం యాదయ్య మాట్లాడుతు తమకు జిల్లా కాంగ్రెస్ పార్టీ బాధ్యత పెంచినందున తాను తన వంతు కృషిగా పార్టీకి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు ఆయన వెంట రజక సంఘం వివిధ గ్రామాల నాయకులు ఉన్నారు.

రక్తదాన శిబిరానికి తరలిన ముస్లిం సోదరులు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్ ఫలక్ నుమాలోని ప్రిసిడెన్సి డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో రక్తదానం చేయడానికి వెళుతున్న ముస్లిం సోదరుల ప్రత్యేక బస్సును సయ్యద్ అఫ్రోజ్ షా ఖాద్రీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బజ్మె కాజ్మియ ఖాద్రీయ జిల్లా అధ్యక్షుడు జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ శిబిరంలో దాదాపు జిల్లా కేంద్రం నుంచి 200 మంది యువకులు రక్తదానం చేయడానికి వెళుతున్నట్లు తెలిపారు. మనం ఇచ్చే రక్తదానం వల్ల ఒకరి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఖాజా మైనద్దీన్, ఇలియాజ్ ముజాహిద్, సయ్యద్ అబ్దుల్ ఖుద్దూస్, మహ్మద్ మోసిన్ , ఖాజా పాషా, జాఫర్, వసీం ఖాద్రీ, అవెజ్ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు


- ఇంకా పూర్తి కాని పోరాట లక్ష్యం
- ఉనికిలో లేనివారు వారసుల మంటూ.. ప్రకటనలు
- తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి : మహబూబ్‌నగర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు.

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు. నాటి వీరతెలంగాణ పోరాట లక్ష్యం ఇంకా నెరవేరాల్సింది. నాటి హైదరాబాద్ సంస్థానం విలీనం గాని లేక విమోచనంతో గాని ఏమాత్రం సంబంధం లేని ఆర్ఎస్ఎస్,బీజేపీ వారు వీరతెలంగాణ ఉద్యమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. వాస్తవాలు ప్రజలకు చెప్పి నాటి ఉద్యమ స్ఫూర్తితో కంకణబద్ధులమై మరోపోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎ. రాములు పిలుపునిచ్చారు. ఆదివారం ఉమ్మడి జిల్లాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వీరతెలంగాణ సాయుధపోరాటం వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

సెప్టెంబర్ 17 అనగానే మనకు ఒల్లు పులకరించే వీరతెలంగాణ సాయుద పోరాటం అమరుల త్యాగాలు గుర్తుకు వస్తాయి.ముఖ్యంగా వీరతెలంగాణ ఉద్యమం త్యాగాలు మరుగున పడేసి విమోచనం బిజేపి, ఆర్ఎస్ఎస్ మూకలు హిందూ ముస్లీంల మద్య జరిగిన గొడవగా చిత్రీకరిస్తున్నారు. అంతేకాదు వీరతెలంగాణ ఉద్యమ చరిత్రను పక్కదారి పట్టించే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. ఆదివారం బీజేపీ అధినేత అమిత్‌షా హైదరాబాద్‌లో విమోచనం పేరుతో హడావుడి చేసి మత చిచ్చుకు ఆజ్యం పోయడం బాదకరం.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సమయంలో బీజేపీ ఆనవాళ్ల కనబడవు. అటువంటి బీజేపీ, ఆర్ఎస్ఎస్ వారు తెలంగాణ రైతంగా పోరాటానికి వారసులమని చెప్పుకోవడం మత తత్వ విధానానికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. ఇక కాంగ్రెస్ ఈ ఉద్యమానికి ఏమాత్రం సహకరించకపోగా మరింత ఊచకోతలకు పాల్పడింది. జామీన్‌దారులు, జాగీర్‌దారులు భూస్వాములు నాటి ప్రధాని నెహ్రూ సైన్యం అండతో అనేక మంది ఉద్యమ కారులు, రైతులను పొట్టన పెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్‌ది.ఇక మరో ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ ఆసమయంలో ఉనికిలోనే లేదు. ఇప్పుడు వీరు సమైఖ్యత దినంగా జరుపుకోవడం సిగ్గుచేటు. కమ్యూనిస్టులు వెట్టికి వ్యతిరేకంగా భూమికోసం, బుక్తికోసం, పీడిత జనవిముక్తి కోసం నైజాం రజాకార్లతో పాటు బడా జాగీర్‌దారులకు వ్యతిరేకంగా వేలాది మంది ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులది. 3వేల గ్రామాలను ప్రజారాజ్యాలుగా స్థాపించుకున్నారు. మూడు ఏళ్లలో ఫీడన నుండి విముక్తి చేసి 10 లక్షల ఎకరాలను పేదలకు పించిన ఘన చరిత్ర కమ్యునిస్టులకే దక్కుతోంది. సీలింగ్, భూసంస్కరణలు వంటి చారిత్రాత్మకమైన చట్టాలు తీసుకరావడానికి కారణమైన తెలంగాణ సాయుద పోరాటం వారుసులమని బిజేపి నిస్సుగ్గుగా చెప్పుకోంటుంది. నిజాం రజాకార్ల చేతులో 15 వందల మంది 2500 మందిని పొట్టన పెట్టుకుంది. సాంఘీక పీడన, ఆర్థిక దోపిడికి వ్యతిరేకంగా చేసిన పోరాటం చారిత్రాత్మకంగా నిలస్తుంది. నాడు అమరులు అయిన వారిలో హిందు ముస్లీంలు ఇరువురు ఉండటం చూస్తుంటే మనకు తెలుస్తోంది. ఇది హిందూ ముస్లీంలకు మద్య జరిగిన యుద్ధం కాదని.నాటి ఉద్యమంలో పుచ్చలపల్లి సుందరయ్య, బీంరెడ్డి నర్సింహారెడ్డి, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రాంచద్రారెడ్డి, కమలాదేవి, మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ, దేవులపల్లి వెంకటేశ్వరరావు, రంగమ్మ, రంగయ్యలు ఉన్నారు. వీరి పోరాట స్ఫూర్తితో మనం మరింత ఉత్తేజంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది.



వీరతెలంగాణ సాయుధపోరాట స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి



నాటి వీరతెలంగాణ సాయుదపోరాట స్ఫూర్తితో మనం మరింత ఉద్యమాలకు సిద్ధం కావాలి. ముఖ్యంగా ఫ్యూడల్ నైజాం నవాబులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టుల పాత్రను అంగీకరించడానికి బీఆర్ఎస్‌కు గాని కాంగ్రెస్‌లకు ఇష్టం లేదు. అవి భూస్వాములకు వత్తాసు పలికే పార్టీలు. తెలంగాణ సాయుదపోరాటంలో అనేక మంది కమ్యూనిష్టులు నేలకొరిగారు. వారి త్యాగపలితమే నేడు అనేక సంస్కరణలు వచ్చాయి. ముఖ్యంగా భూంస్కరణలో బాగంగా సీలింగ్‌యాక్ట్ వచ్చింది. అదే స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలకు సిద్ధం కావాల్సి ఉంది.

ఎ. రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్

మట్టి వినాయకులను పెడుదాం..పర్యావరణాన్ని కాపాడుదాం

- విగ్రహాలకు పెరుగుతున్న వైనం
- పూలు,పండ్లలకు డిమాండ్
- నేడు వినాయక చవితి
- కాలుష్యానికి కారణం రసాయానిక రంగులు
- రంగు నీళ్లుగా మారుతున్న చెరువులు, రిజర్వాయర్లు
- పట్టించుకొని పాలకులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వినాయక చవితి ఓరంగుల కలగా మారుతోంది. మట్టి వినాయకులతో మొదలయ్యిన ఈ పండగ క్రమంగా రసాయాన పదార్థలతో తయారు చేస్తున్నారు. దీంతో వినాయక విగ్రహం ఖరీదు కావడమేగాక నీటి కాలుష్యం ఏర్పడి ప్రాణాంతకంగా మారే అవకాశాలున్నాయి. ముఖ్యంగా వినాయక విగ్రాహాల ఏర్పాటు విషయంలో అధికారులు మట్టి వినాయకుల తయారు చేసేలా చైతన్యం చేయాల్సింది.

పట్టణంలో గ్రామంలో ఒకే విగ్రహాన్ని అదీ మట్టి విగ్రహం మాత్రమే పెట్టేవారు.ఇప్పుడు ట్రెండ్ మారి పోయింది.ప్రతి కాలనీలో ప్రతి సామాజిక వర్గం ఒక వినాయకుడిని పెడుతున్నారు. ఇప్పుడు ప్రయివేటు ,ప్రభుత్వ కార్యాలయాలలో సైతం విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు.విగ్రహాల తయారి దారులకు ఉపాది వస్తుందన్న మాట నిజమే కాని విగ్రహ తయారికి అయ్యే ఖర్చు సైతం ప్రతి ఏటా పెరిగిపోతుంది.విగ్రహాలకు వాడే మెటేరియల్ విలువ పెరగడం వలన తయారీ దారులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలుస్తోంది.

విచ్చలవిడి ఖర్చులు..

విగ్రహాల ఏర్పాటుతో పాటు విచ్చలవిడి ఖర్చు చేస్తారు. ప్రతి రోజు డిజే పాటలు, నృత్యాలను ఏర్పాటు చేస్తారు.యువకులు మద్యం తాగి పాటలకు నృత్యాలు చేయడం సర్వ సాధారణం అయ్యింది.డప్పులు,బోజనాలు, ప్రతి రోజు పూజ బ్రాహ్మణ ఖర్చులు తడిసి మోపెడవు తున్నాయి. వినాయక చవితి వల్ల ఇటు తయారి దారులు, అటు విగ్రహ ఏర్పాటు దారులకు ఏడాదికి ఏడాది ఖర్చు పెరిగిపోతుంది.

కొలాహాలం : సాధారణంగా వినాయక నిమజ్జనం 9 రోజులకు చేస్తారు. కొందరయితే మూడు రోజులు ఐదు రోజులకు నిమజ్జనం చేస్తారు.కార్యాలయాలలో పనిచేసే వారికి సమీప కుటుంభాలు ఈ చప్పుడుకు బేజారవుతారు.

వ్యాపారులు ఫుల్ : వినాయక చవితి సందర్భంగా వాణిజ్య వ్యాపారాలు జోరుందుకుంటాయి. ముఖ్యంగా లడ్డులు, ఖార, బొందుకు బలే గిరాకి ఉంటుంది. తమ వస్తువుల ధరలు రెట్టింపు చేసి అమ్ముతున్నారనే విమర్శలున్నాయి.

భారీ విగ్రహాలు : ఉమ్మడి జిల్లాలో వినాయక విగ్రహాలను భారీగా నెలకొల్పుతున్నారు. ముఖ్యంగా 20 పీట్లు 30 పీట్ల వరకు నెలకొల్పుతున్నారు. ఎంత ధర అయినా సరే రాజీ పడటం లేదు.. వీటిని నిమజ్జనం చెరువులు,రిజర్వాయరులో చేస్తారు. దీనివల్ల నీళ్ల రంగుగా మారి తాగడానికి వీలు లేకుండా పోతుంది. ముఖ్యంగా ఈ నీల్లు తాగడం వల్ల పశువులు చనిపోయే అవకా శాలున్నాయి. ఇందులో ఉండే చేపలు సైతం చనిపోయి మత్స్యకార్మికులు తీవ్రంగా నష్టపోయే అవకాశాలున్నాయని తెలిపారు.

మట్టి వినాయకులే వాడాలని చైతన్యం చేయాలి

వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు డబ్బులకు వెనకాడకుండా భారీ విగ్రహాలను నెలకొల్పుతున్నారు. అయితే ఈ విగ్రహాల తయారి రసాయానిక పదార్థాలతో కూడుకున్నవి. వీటిని చెరువులో నిమజ్జనం చేస్తే జల కాలుష్యంగా మారుతోంది.అందుకే మట్టి వినాయకులనే తయారు చేయాలి.

ఎ. రామకృష్ణ, జనవిజ్ఞాన వేదిక
జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

మట్టి వినాయకులనే వాడండి కాలుష్యానికి దూరంగా ఉండాలి

మట్టి వినాయకులన వాడి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలి.ముఖ్యంగా రంగుల వినాయకులను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల జల కాలుష్యం ఏర్పడుతోంది. దీంతో పశువులు, చేపలు చనిపోయే అవకాశాలున్నాయి. అందుకే రంగుల వినాయకులకు దూరంగా ఉండాలి. ప్రజా ఆరోగ్యాలను కాపాడుకోవాలి.

మురళిమోహన్, తహసీల్దార్, తెలకపల్లి

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించాలి

మహబూబ్ నగర్ : రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించాలని టీజిపెటా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దూమర్ల నిరంజన్, జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి జి.శరత్ చంద్ర అన్నారు. కరీంనగర్లో ఈనెల 30, అక్టోబర్ 1న జరిగే 9వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారుల ఎంపికలను ఆదివారం స్థానిక మెయిన్ స్టేడియంలో నిర్వహించారు. ఎంపికలను జెండా ఊపి దూమర్ల నిరంజన్, శరత్ చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబరచాలని కోరారు. క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఓడినవారు నిరాశచెందకుండా మళ్లీ గెలుపు కోసం శ్రమించాలని కోరారు. అండర్-14, అండర్-16, అండర్-18, అండర్- 20 బాల, బాలికలకు ఎంపికలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి రమేశా బాబు, అథ్లెటిక్స్ కోచ్ లు సునీల్ కుమార్, ఆనందకుమార్, ఎం. శ్రీనివాసులు, పీఈటీలు సి.శ్రీనివాసులు, జి.రాజు, పి.శ్రీనివాస్, దత్తాత్రేయ, జగత్, మొగులాల్ తదితరులు పాల్గొన్నారు.

విజయభేరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

గండీడ్ :మండల కేంద్రంలో ఆదివారం పరిగి మాజీ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి పిలుపుమేర వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన విజయభేరి సభకు నాయకులు,కార్యకర్తలుభారీసంఖ్యలోతరలి వెళ్లారు.

గండీడ్ మండలమును వికారాబాద్ జిల్లాలో కలపాలి

నవతెలంగాణ -గండీడ్

మండల కేంద్రంలో ఆదివారం మాజీ డిప్యూటీ స్పీకర్,మాజీ ఎమ్మెల్యే,ప్రస్తుత పరిగి ఎమ్మెల్యే తండ్రి అయినా కొప్పుల హరీశ్వర్ రెడ్డికి మండల నాయకులు గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలని వినతి పత్రం అందించారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఇచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ నరేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, వెంకటయ్య గౌడ్,జోగు కృష్ణ గౌడ్, వివిధ గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

కృష్ణా జలాలతో శివాలయంలోఅభిషేకం

నవతెలంగాణ -బాలానగర్

గుండేడు గ్రామంలో ఆదివారం కృష్ణా జలాలతో దేవుళ్ళకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలమూరు. రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా శనివారం సీఎం కేసీఆర్ స్విచ్ ఆన్ చేసి వదిలిన కృష్ణా జలాలతో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పార్టీ శ్రేణులు, ప్రజలు అభిషేకాలు జరుపుతున్నారాని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఆయన వెంట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పి శ్రీనివాసరావు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకటాచారి .ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి .గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్ .గ్రామస్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు ద్వారా చౌరస్తా నుండి హనుమాన్ దేవాలయం వరకు బ్యాండ్ భజంతో వెళ్లి అభిషేకం నిర్వహించారు ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు దేవాలయాలని కృష్ణానీలతో అభిషేకం చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు మండల ఎంపీటీసీలు సర్పంచులు అభిమానులు పాల్గొన్నారు.

గండీడ్ : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం సందర్భంగా నార్లపూర్ నుండి తీసుకొచ్చిన కృష్ణా జలాలతో ఆదివారం ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి,జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి మండలంలోని వెన్నచెడ్ గ్రామంలో కలశంలో తీసుకొచ్చిన జలాలతో శివునికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, ఏపీఎం బాలకృష్ణ, మహిళా సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు

నవతెలంగాణ - మహబూబ్ నగర్

శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఫౌండర్, సీనియర్ కరాటే మాస్టర్ కె .వెంకటేష్. ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఫౌండర్ కె.వెంకటేశ్ మాట్లాడుతూ బెల్టు గ్రేడింగ్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వివిధ బెల్టులు అందజేసినట్లు తెలిపారు. టి. సంతోష్ బ్రౌన్ బెల్టు, పి. మానస మెరూన్ బెల్టు, గౌతమ్, అక్షితరెడ్డి, సాహితిరెడ్డి బ్లూ బెల్టు, విఘ్నేష్ ఆరెంజ్ బెల్టు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్, వెంకటేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్య విద్యార్థులకు నాది : మంత్రి



మహబూబ్ నగర్ : విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య ఒక పునాది రాయిలాగా తయారయ్యే విధంగా విద్యను బోధించాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు పురావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహబూబ్ నగర్ జనహృదయ విజేత పేరిట సింగర్ కమల ఆలపించిన పాటను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఇంటర్ విద్యను విద్యార్థులకు మంచి చదువు చెప్పాలని వారు సూచించారు. ఇక్కడనుండి ఉన్నత చదువులకు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే విధంగా బోధన ఉండాలని సూచించారు. దాదాపుగా ఇక్కడ అన్ని విద్యా సంస్థలు ఉండగా.. ప్రస్తుతం ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల కూడా వస్తుండడంతో స్థానిక విద్యార్థులకు ఇక్కడే అన్ని రకాల విద్యావకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.. ఒకప్పుడు స్థానికంగా అవకాశాలు లేక యువత వలసలు వెళ్లే పరిస్థితి ఉండేదని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి చెందిందని తెలిపారు. ఎవరు అడగకపోయినా దివిటిపల్లి వద్ద 400 ఎకరాల్లో ఐటీ కారిడార్ ఏర్పాటు చేశామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే అక్కడ పలు అమెరికన్ సాఫ్ట్వేర్ సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించాయన్నారు. అమర్ రాజా లిథియం గిగా పరిశ్రమ ప్రారంభంతో పదివేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. భవిష్యత్తులో అనేక పరిశ్రమలు ఇక్కడికి తరలి వస్తాయన్నారు. విద్య ఉద్యోగ రంగాల్లో మహబూబ్ నగర్ నెంబర్ వన్ గా నిలుస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, కౌన్సిలర్ రామ్ లక్ష్మణ్, వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ గీతా దేవి, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ దుష్ప్రచారాలను తిప్పి కొట్టండి: ప్రజా సంఘాల నాయకులు



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం నిజమైన వారసులు కమ్యూనిస్టులే నని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు ,ప్రజా సంఘాల నాయకులు అన్నారు ఆదివారం మహబూబ్ నగర్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తెలంగాణ సాయుధ రైతంగ పోరాటాల వారోత్సవాల ముగిoపు సందర్భగా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎ రాములు, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ ,జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మీసాల కురుమయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 10 నుండి 17 వరకు వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశామన్నారు. దున్నేవారికి భూమి అనే నినాదం సాయుధ రైతంగా పోరాటం ఎర్రజెండా చేసిందన్నారు. ఆ ఫలితంగా భారతదేశంలో భూ పంపిణీ చట్టం రావడానికి ప్రధాన భూమిక పోషించిందన్నారు. నిజం సర్కార్ భూసామే దోపిడీకి వ్యతిరేకంగా ఆరోజు ఎర్రజెండా నీడ నా పేదలు కష్టజీవులు, కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు అండగా నిలిచారని తెలిపారు. అలాంటి పోరాటాన్ని నేడు ముస్లిం హిందువుల మధ్యన చిచ్చు పెట్టి బీజేపీ విష ప్రచారం చేయడం మానుకోవాలని వారు హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు చైతన్య ప్రదర్శించి ఐక్యంగా బిజెపి, ఆర్ఎస్ఎస్ ఎత్తుగడల్ని తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రాజు కుమార్ చంద్రకాంత్, ఎ పుష్పలత ,గౌసియా బేగం, మాణిక్యం రాజు ,హన్మంతు, శివాని, ఖయ్యం సయ్యద్ గౌస్ వర్థ, గాలన్న ,సత్యం పాండు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: సెప్టెంబర్ 10 నుండి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాలలో భాగంగా ఆదివారం జడ్చర్ల మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దీప్లానాయక్, జగన్ ,నాయకులు సాయిలు, యాదయ్య, ప్రభావతి ,సరోజ, భాగ్యలక్ష్మి, సత్తెమ్మ ,మహేశ్వరి, సుజాత, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ కు వినతి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తమ హక్కుల కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని కిల్లే గోపాల్ డిమాండ్ చేశారు.ఆదివారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. అనంతరం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి పుష్పలత , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆది విష్ణువర్ధన్ ,మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు కేశవులు, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాండు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతు ,ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఖయ్యూం, సిఐటియు జిల్లా నాయకులు బి చంద్రకాంత్ ,సిఐటియు టౌన్ నాయకులు జి రాజ్ కుమార్, అంగన్వాడి టీచర్లు కళావతి, గౌసియా బేగం, సుగుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

బాలోత్సవాలలో పాల్గొన్న వారికి అభినందలు

- నిర్వహణ కమిటీ బెక్కెం జనార్ధన్,ప్రతిభ, వీరాంజనేయులు





మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి : సెప్టెంబరు 14,154 తేదీలలో స్థానిక పంక్షన్ హాల్‌లో జరిగిన పిల్లలమర్రి బాలోత్సవాలు, పిల్లల జాతర విజయవంతంగా జరిగింది. ఈ జాతర ఉత్స వాలకు సహకరించిన పెద్దలకు, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, రవికుమార్ తదితరులకు ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు వాళ్లను ప్రోత్సహించిన ఉపా ధ్యాయులకు, తల్లిదండ్రులకు నిర్వాహణ కమిటీ అభినందనలు తెలిపింది.గత రెండు బాలోత్సవాల అనుభవాలను పరిశీలించి వచ్చే బాలోత్సవాలను మరింత విస్తృతంగా పెద్దఎత్తున నిర్వహించడానికి కృషి చేశారు. రెండు రోజులుగా జరిగిన కార్యక్రమంలో చిన్నారుల కేరింతలు ఒకవైపు పద్యపటనం, దేశబక్తి గీతాలాపన మరోవైపు చూపరులను ఆకట్టుకున్నాయి.బృందావన్ గార్డెన్‌లో జరిగిన వివిధ కార్యక్రమాలలలో ఉత్తమ ప్రతిభ అనకుండా ప్రతి ఒకరికి బహుమానాలు, సర్టిఫికెట్లు అందజేశారు. స్కౌట్ గైడ్స్, రెడ్‌క్రాస్, కళాశాల విద్యార్థులకు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా బాలోత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. పిల్లలమర్రి బాలోత్సవం విజయవంతం అయ్యిందన్నారు.కార్యక్రమంలో ప్రమోద్, వర్మ, శర్మ మల్లేష్, వెంకటస్వామి తథితరులు పాల్గొన్నారు.

ఆనందంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలి

నవతెలంగాణ బాలానగర్

గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీసులు సూచనలు పాటించాలని అలాగే పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను తప్పకుండా నమోదు చేసుకోవాలని రాజాపూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి ఆదివారం పేర్కొన్నారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659360 కు సమాచారం అందించలని సూచించారు. ఈ పండుగను గణేష్ నిమజ్జన ఉత్సవాలను అందరు ఆనందోత్స వాల మధ్య శాంతియుతంగా నిర్వహించుకోవాలని... ఎవరు ఎలాంటి బలవంతపు చందాలకు కాల్ పడకూడదని, బలవంతపు చందాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

బాలానగర్ : నేటి నుండి 11 రోజులపాటు జరిగే వినాయకుని పండగా నిమజ్జనా కార్యక్రమాలను శాంతియుతంగా సామరస్యంగా కుల మతాలకు అతీతంగా అందరూ జరుపుకోవాలని బాలానగర్ ఎస్సై శ్రీనివాస్ అన్నారు. ఆదివారం అఖిల సమావేశం వినాయక నిమజ్జనం కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తూ వినాయకుని పండుగ నిమజ్జన నిబంధన కార్యక్రమాలను వారికి వివరించారు. మూడు రోజులు ఐదు రోజులు 11 రోజులు పూజలు నిర్వహించి నిమజ్జనం నిర్వహించుకోవాలని అన్నారు.మీ సేవ ద్వారా పోలీస్ ఆంక్షలు దరఖాస్తు అప్లికేషన్ ఫారం నింపి రేపు మధ్యాహ్నం వరకు ఇవ్వాల్సిందిగా కోరారు 11వ రోజు తర్వాత నిబంధనలు పాటించకుండా వినాయకుని యధావిధిగా కొనసాగితే గ్రామపంచాయతీ డాక్టర్ తో తానే నిమజ్జనం నిర్వహిస్తామని ఆయన అన్నారు పోలీస్ ఆంక్షలు ప్రకారమే బిజెలు సింగిల్ ఫేస్ పెట్టాలని ఎవరికీ ఇబ్బంది కలగకుండా సమకూర్చుకోవాలని కోరారు.

దళిత మహిళా భర్త పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి



మహబూబ్ నగర్ : కోయిలకొండ మండలం చందాపూర్ గ్రామంలో దళిత మహిళా సర్పంచ్ ఆమె భర్త బాలచందర్ పై జరిగిన దాడి వారిని వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందాపూర్ గ్రామంలో కొత్త ఓటర్ల పేర్లు బిఎల్ఓ అంగన్వాడీ టీచర్ అడిగితే ఇవ్వకుండా గ్రామ సభ దగ్గర బిఎల్ఓ భర్త డీలర్ మొగులయ్య సర్పంచ్ ఆమె భర్త బాలచందర్ ను కులం పేరుతో దూషించి వారిపై దాడి చేశారని వారు అన్నారు. కట్టెలతో వీరి అనుచరులు బాలయ్య ,రఘు ,బాలయ్య ,దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేస్తే ప్రజలు అడ్డుకున్నారు. లేకుంటే పరిస్థితి దారుణంగా ఉండేది అన్నారు. సర్పంచ్ అడిగిన కొత్త ఓటర్ల పేర్లు ఇవ్వకుండా దాడి చేసిన డీలర్ ను డీలర్షిప్ రద్దు చేయాలని గొడవకు కారణమైన అంగన్వాడీ టీచర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.గతంలో 8 మంది దళితుల తలలు ఈ వర్గం వారే పగలగొట్టారని అన్నారు . దాడి చేసి కులం పేరుతో దూషించిన బిఎల్ఓ డీలర్ వారి అనుచరులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మోహన్, ఉపాధ్యక్షులు హనుమంతు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏం రాజు ,ఆది విష్ణు ,పాండు పాల్గొన్నారు.

పాఠశాల బలోపేతానికి విద్యార్థులు కృషి చేయాలి

మిడ్జిల్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత శిఖరాలకు వెలిగిన పూర్వ విద్యార్థులు పాఠశాల బలోపేతానికి తమ వంతు సహకరించి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని ఉపాధ్యాయులు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో 2023 24 సంవత్సరాలు చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడారు. 20 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాల చదువుకొని వివిధ స్థాయిలో ఉద్యోగాలలో బిజినెస్ లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు యాది ఏసుకొని ఎంతో సంతోషపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవడం ద్వారానే ఈరోజు ఎంతో ఉన్నత స్థానాలకు ఎదిగామని విద్యార్థులు మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రామాంజ రెడ్డి , శ్రీనివాసులు, మధు, నారాయణ, కృష్ణ, అండలమ్మ ప్రేమలత, రవి శంకర్, పూర్వా విద్యార్థులు మాసుం బాబా, రామానుజన్, శ్రీనివాస్ రెడ్డి, మక్బూల్, రవి, నీలకంఠం, తిరుపతి, మధుసూదన్ రెడ్డి , సంపూర్ణ, రాణి, పాల్గొన్నారు.

సుభిక్ష తెలంగాణ ఆవిష్కరణ కేసీఆర్ లక్ష్యం

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- కృష్ణాజిల్లాలతో వెంకటేశ్వర ఆలయంలో అభిషేకం



నవతెలంగాణ వనపర్తి : సుభిక్ష తెలంగాణ ఆవిష్కరణే లక్ష్యంగా పెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కృష్ణా నీటిని ఒడిసిపట్టి పాలమూరు బీళ్లలో పారించాలన్న రైతుల కలలు నెరవేరుతున్న సంధర్బంగా నార్లాపూర్ నుండి కృష్ణా నీళ్లతో నింపి తీసుకువచ్చిన కలశంతో ఊరేగింపుగా వనపర్తి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చి స్వామివారిని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం అభిషేకించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలమూరు ప్రజల చిరకాల కోరిక నెరవేరిందన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. భారతదేశ చిత్రపటంలో ఆకుపచ్చ తెలంగాణ శాశ్వత చిరునామాగా నిలుస్తుందన్నారు. ఒకనాడు వెయ్యి అడుగులలోతు బోరు వేస్తే తాగునీటి కోసం కటకటలాడిన పరిస్థితి ఉందన్నారు. నేడు 300 అడుగుల భూగర్భంలో 60, 70 కిలోమీటర్ల సొరంగాలలో కృష్ణమ్మ ప్రవాహం ఒక మహాద్భుత జలదృశ్యం , అరుదయిన సంధర్భం అని మంత్రి అన్నారు. పాలమూరు రంగారెడ్డి మానవాద్భుత నిర్మాణం చేశామన్నారు. ఇది తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో ఆరు జిల్లాలలో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందనున్నదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేశామన్నారు. నేడు, రేపు గ్రామగ్రామాన దేవుళ్లకు కృష్ణానీటితో అభిషేకాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్ , బీఆర్ఎస్ కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

బీసీలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్

బీసీలు మేల్కొని బీఎస్పీ పార్టీలో చేరి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని, బీసీలకు న్యాయం జరగాలంటే రాజ్యాధికారమే అంతిమ పరిష్కారమని బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ అన్నారు ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ్ సంఘం భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గణపురం కృష్ణ మాట్లాడుతూ మన రాష్ట్రంలో రాజకీయ పార్టీలు మనలను వాడుకుంటున్నారు కానీ వెనకబడినటువంటి మనకు రావలసినటువంటి పదవులు కానీ రాజ్యాధికారం కానీ ఉద్యోగాలలో నష్టం కలుగుతుందన్నారు. ఇలాంటి నష్టాన్ని మనం చవిచూడకుండా ఉండాలంటే రాజ్యాధికారం మన చేతులలోకి రావాలని వారన్నారు ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రజక యాదవ బోయ నాయి బ్రాహ్మణ వడ్డెర సాగర తదితర కులాలకు చెందిన వారు పాల్గొని జరుగుతున్నటువంటి అన్యాయం గురించి ప్రస్తావించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 సంవత్సరాలు స్వతంత్రం వచ్చినా కూడా బీసీ కులాలకు సరైన న్యాయం జరగలేదని బీసీ కులాల పై జరుగుతున్న అన్యాలను అణచివేతలను గురించి చర్చిం చుకున్నారు కాబట్టి ఇకనైనా మేల్కొని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీసీలకు రాజ్యాధికారం 60 నుంచి 70 అసెంబ్లీ సీట్లు కేటాయిస్తారని చెప్పడం జరిగింది బీసీలకు సరైన న్యాయం చేయడానికి బహుజన సమాజ్ పార్టీ సిద్ధంగా ఉందని వారు తెలిపారు. వనపర్తి నియోజకవర్గం లో 50 సంవత్సరాల నుంచి కేవలం పది మంది మాత్రమే అధికారంలో ఉన్నారని బీసీలకు కేవలం ఓటర్లుగా మాత్రమే ఉన్నారని ఇప్పటికైనా బీసీలు మేల్కొని బీఎస్పీ పార్టీలో చేరి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మూలుగు తిరుమలేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గడ్డం మహేష్, జిల్లా కార్యదర్శి రమేష్ , పెద్దమందడి మండల అధ్యక్షులు బి కృష్ణ గణపురం మండల ఉపా అధ్యక్షులు రమేష్ ,నాయకులు కురుమయ్య, గంధం శివ, జిల్లా కన్వీరాజ్ సుభాష్ చంద్ర, కురుమన్న యాదవ్, బండలయ్య, ఆంజనేయులు, మైబుస్, బోయ రవీందర్, వడ్డెర విజయ్ కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు

రెండో విడత గొర్రెల పంపిణీ



ఆత్మకూర్ : ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో ఆదివారం యాదవ సోదరులకు రెండో విడత గొర్రెల పంపిన చిట్టెం రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఆత్మకురూ పట్టణంలో మార్కెట్ యార్డ్ నందు ఆత్మకూరు, పిన్నెంచేర్ల, మేడపల్లి గ్రామాలకు చెందిన 30 యూనిట్ల గొర్రెలు పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైఎస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, రేచింతల పిఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

అమరచింతలో.. అమరచింత పట్టణంలో శ్రీకృష్ణ యాదవ సంఘానికి 12 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రమేష్, బిఆర్ఎస్ నాయకులు ఎస్సే ఏ రాజు, మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణ గౌడ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ఫోన్ ..

రేవల్లి : గోపాల్ పేట్ మండలం ఆమడాలకుంట తాండాకు చెందిన భీమ్లా అనే వ్యక్తి, ఆగస్టు 19న తన సెల్ ఫోన్ను పోగొట్టుకోవడం జరిగింది. అయితే ఈ సెల్ ఫోన్ విలువ 21 వేల రూపాయలు ఉంటుంది. ఈ విషయాన్ని గోపాల్ పేట్ పోలీసు వారికి ఆగస్టు 24వ తారీఖున వివరించగా పోలీసు వారు, అనే సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, బాధితుడు భీమ్లా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ని తనకి ఆదివారం వెతికి అప్పజెప్పగింజారు. పోగొట్టుకున్న తన ఫోన్ తనకు తిరిగి రావడంతో, బాధితుడు ఎస్ఐ వెంకటేశ్వర్లు గారికి తన యొక్క ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

గణేష్ మండపాల విద్యుత్తు వినియోగ రుసుం తప్పనిసరి

రేవల్లి : ప్రతి గణేష్ మండప నిర్వహణ నిమిత్తం విద్యుత్తు వినియోగానికి గాను, గణేష్ మండపాల నిర్వాహకులు వినియోగించే విద్యుత్తు వాడకమును బట్టి, 1500 నుంచి 5500 రూపాయల వరకు విద్యుత్ వాడటానికి విద్యుత్ వినియోగ రుసుము చెల్లించాలని రేవల్లి విద్యుత్ అధికారి శ్రీశైలం అన్నారు. ఇలా సహకరించని యెడల, రేవల్లి మండలంలోని గ్రామాలల్లో గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

కాంగ్రెస్ బహిరంగ సభకు తరలిన నాయకులు

వీపనగండ్ల : రంగారెడ్డి జిల్లా మహేశ్వరవరం నియోజకవర్గంలో తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే విజయభేరి బహిరంగ సభకు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు వాహనాలలో భారీగా తరలి వెళ్లారు కార్యక్రమంలో మాజీ మండల రైతుబంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల యాదవ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, నాయకులు వైయస్ వెంకటయ్య, ఎస్, రవీందర్ రెడ్డి, గోపి మహేష్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

మదనాపురం : పట్టణ కేంద్రంతో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు ఆదివారం నాడు హైదరబాద్ లోని తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కాంగ్రెస్ శ్రేణులు సభకు వెళ్లినట్లు మండల నాయకులు వెల్లడించారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవం

నవ తెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు విలీన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు బస్టాండ్ దగ్గర నెలకొల్పినటువంటి తెలంగాణ వీరనారి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి తెలంగాణ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్ రవి ప్రసాద్ గౌడ్ ప్రధాన కార్యదర్శి డి కృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి నైజం కు వ్యతిరేకంగా దొరల, పెత్తందారుల ఆగడాలను ఎదిరిస్తున్న రైతులు కూలీలు మట్టి మనుషులు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని 4,000 మందికిపైగా అమరులయ్యారని వారి రక్తతర్పణంతో ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావానికి నాంది పలికిందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను ప్రజలకు అందినప్పుడే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కళా సహకారం అవుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 20 రోజులుగా ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు చేపడుతున్న దీక్ష సిబ్బందికి వారు సంఘీభావం వ్యక్తం చేశారు 5000 రూపాయల నగదును జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అందజేశారు కార్యదర్శి బి వెంకటేష్ శ్రీనివాస్ గౌడ్ ఆర్ రామన్ గౌడ్ మురళి కోశాధికారి ఆడిట్ కన్వీనర్ టి హనుమంతు ఏ వెంకటేష్ బక్కన్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి డి రాధాకృష్ణ శ్రీకాంత్ అయోధ్య రాముడు బి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మిస్తాం: సీపీఐ(ఎం)



వనపర్తి : రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మిస్తామని వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ అన్నారు. వనపర్తి జిల్లా పాన్గల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ పోరాట వార్షికోత్సవాలు ముగింపు సభ అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) మండల నాయకులు వెంకటయ్య అధ్యక్షత వహించారు సందర్భంగా రేమద్దుల గ్రామం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ మండల కేంద్రంలో ముగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ 10 నుండి 17 వరకు వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఈ బైక్ యాత్రను నిర్వహిస్తా ఉన్నామన్నారు తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో అనేక గ్రామాల్లో గ్రామ స్వరాజలను స్థాపించడం జరిగింది. పేదలకు భూములు పంచడం జరిగింది. దున్నేవారికి భూమి అనే నినాదం సాయుధ రహితంగా పోరాటంలో ఇవ్వడం



అనేది జరిగింది ఫలితంగా భారతదేశంలో పంపిణీ చట్టం రావడానికి ప్రధాన భూమిక పోషించింది నిజం సర్కార్ ఆచరిత భూసామే దోపిడీకి వ్యతిరేకంగా ఆరోజు ఎర్రజెండా నీడ నా పేదలు కష్టజీవులు కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు అండగా నిలిచారు అలాంటి పోరాటాన్ని నేను మానవులు ముస్లిం హిందువుల మధ్యన జరిగిన పోరాటంగా బిజెపి విష ప్రచారం చేయడం మానుకోవాలని వారు హెచ్చరించారు దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అనేకమంది ఎర్రజెండా ముద్దుబిడ్డల్ని బలిదానం ఇచ్చిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు ఇవాళ తెలంగాణ వీలైన దినమని విమోచన దినమని ఓట్ల రాజకీయం చేస్తున్న పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలి ప్రజలకు వారు పిలుపునిచ్చారు ప్రజల మధ్య మతపరమైన విభజన సృష్టించి రాజకీయ లబ్ది పొందెందుకే తెలంగాణ సాయుధ రైతంగ పోరాటానికి మతం రంగు పులుముతున్నారు చరిత్రను వక్రీకరిస్తున్నారు తెలంగాణ ప్రజలు చైతన్య ప్రదర్శించి ఐక్యంగా బిజెపి ఆర్ఎస్ఎస్ ఎత్తుగడల్ని ఓడించాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వారి సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో లిసిపిఎం పార్టీ మండల నాయకులు వేణు, సూర్యవంశం రాము, కమలాకర్, నిరంజన్, కాజా, భాస్కర్, కోదండ రాములు, రాములు కుమార్ మల్లేష్. బాలయ్య. తిరుపతయ్య మహేష్ పాల్గొన్నారు.

వీపనగండ్ల : తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారసులు కమ్యూనిస్టులని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు ముగింపు సందర్భంగా మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాల ముందు బైక్ ర్యాలీని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సంగి నేనిపల్లి గ్రామ సర్పంచ్ మౌలాలి జెండా ఊపి ప్రారంభం చేశారు. వీపనగండ్ల గ్రామంలో పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ తెలంగాణ సాయుధ రహితంగా పోరాటం నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. అనంతరం చౌరస్తా దగ్గర సభ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్ బాషా, మురళి, నాయకులు సిహెచ్ వెంకటయ్య, బాల గౌడ్ ఆశన్న ఈశ్వర్ శివ నాగరాజు ముత్యాలు నవీన్ ఖాజా హుస్సేన్ శ్రీనివాసులు రాముడు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు

పానగల్ : వీర తెలంగాణ అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏం బాల్య నాయక్ అన్నారు. పాన్గల్ మండల ,తెల్ల రాళ్లపల్లి తండాలో. వీర తెలంగాణ సాయిధ పోరాటాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతమ్మ సిపిఎం నాయకులు సోమ్లా నాయక్ బిలియన్ నాయక్ రవి నాయక్ కిషోర్



నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : వీర తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలను నిర్మిస్తామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి,వనపర్తి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు రాజు అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో ఉద్యమ నాయకులకు నివాళి అర్పిపించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు వెంకట్ రాములు, వెంకటేష్, మనివర్ధన్,మాసన్న,మొగిలి, హమాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : అమర చింత మండల కేంద్రంలో ఆదివారం దుపాయి కుంటలో గుడిసెల దగ్గర సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపి ,మండల నాయకులు ఆర్ ఎన్ రమేష్, అజయ్ ,శ్యాంసుందర్ ,రవి, అనంతమ్మ, వసంత ,మంజుల, తిరుపతి ,అరుణ ,కురుమన్న, తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె



నవ తెలంగాణ ఆత్మకురు

అమరచింత పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం నందు ఆదివారం ఏడో రోజు అంగన్వాడి ఉద్యోగులు సమ్మె నిర్వహించారు .ఈ సందర్భంగా సిబిటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్, జిల్లా నాయకురాలు నాగేంద్రమ్మ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు పగలగొట్టి అంగన్వాడి సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేస్తుందని వారు పేర్కొన్నారు. పోరాడే సంఘాలతో చర్చలకు పిలువకపోవడం ప్రజాస్వామికమని అన్నారు. అంగన్వాడి సిబ్బంది నీ పెర్మనెంట్ చేయాలని, కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని పేర్కొన్నారు .ఇట్టి కార్యక్రమంలో మంజుల, బాలేశ్వరమ్మ ,వజ్రమ్మ, పద్మ, రాధ ,హేమ ప్రభ, పరిమళ, చంద్రమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడీ కార్యకర్తలను పర్మినెంట్



చేసి,కనీస వేతనాన్ని నెలకు 26,000 రూపాయలు ఇవ్వాలని సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ అంగన్వాడీ కార్యకర్తల అధ్వర్యంలో డిమాండ్ చేశారు.కొత్తకోట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఆదివారం నాడు సమ్మె చేపట్టిన అంగన్వాడీలతో కలిసి నిక్సన్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వము అంగన్ వాడీ టీచర్ల పట్ల మొండిగా వ్యవహరిస్తుందని,వెంటనే వారి సమస్యలను పరిష్కారం చేయాలని వెల్లడించారు. ఉద్యోగ భద్రత కల్పించి, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. అధికారులు మొండిగా వ్యవహరిస్తూ అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టి మానసికంగా వేధిస్తున్నారని అలా చేయడం మంచి పద్ధతి కాదని ఆరోపించారు. కార్యక్రమంలో టీచర్లు వెంకటేశ్వరమ్మ, వనజ కుమారి, ప్రసన్న సువర్ణ, రేవతి, కళావతి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వైఎస్ఆర్ టిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్

వనపర్తి : వైఎస్ఆర్ టిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కే వెంకటేశ్వర్లు, తన అనుచరులైన జిల్లా కార్యవర్గం సభ్యులు 50 మందితో వనపర్తి మంత్రి క్యాంపు కార్యాలయంలో కొమ్ము చెన్నయ్య ఆధ్వర్యంలో ఆదివారం చేరారు. బి ఆర్ ఎస్ లో చేరిన నాయకులు కార్యకర్తలకు మంత్రి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పట్టణ ప్రధాన వీధిలలో శోభయాత్ర నిర్వహించారు. ఆలయంలో విశ్వకర్మ భగవంతునికి వేద పండితులు పూజలు నిర్వహించారు .కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మొగిలి శ్రీధర్ గౌడ్,విశ్వకర్మ రాష్ట్ర సహాయ కార్యదర్శి, సేవ అవార్డు గ్రహీత ప్రతి జ్యువెలర్స్ అధినేత గాడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, గాడి చైతన్య బంగారు శ్రీనివాసులు,బంగారు భాస్కర్ ,ప్రకాష్, బాలరాజు, నరేందర్, పాల్గొన్నారు.

బహుజన పోరాట యోధుడు పెరియార్ నాయకర్

నవతెలంగాణ- మదనాపురం

బహుజన పోరాట యోధుడు పెరియార్ రామస్వామి నాయకర్ అని మహబూబ్ నగర్ జిల్లా బీఎస్పీ ఉపాధ్యక్షులు మాసన్న అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం పెరియార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, తెలంగాణ విముక్తి ప్రతిజ్ఞ దీవాస్ ను జరిపారు. అంటరానితనం,బానిసత్వాన్ని వ్యతిరేకించిన గొప్ప నాయకుడు పెరియారని కొనియాడారు.కార్యక్రమంలో దేవరకద్ర అసెంబ్లీ కార్యదర్శి చిన్న కురుమన్న, మదనాపురం మండల అధ్యక్షులు బురాన్,నాయకులు రాములు, ఆంజనేయులు, చింతకాయల రాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి విశ్వబ్రాహ్మణ సంఘం సన్మానం



నవతెలంగాణ వనపర్తి : విశ్వకర్మ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నేత తూడి మేఘారెడ్డిని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరాచారి ఆధ్వర్యంలో విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. పరమేశ్వర ఆచారి మాట్లాడుతూ గతంలో విశ్వబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ రేకుల కోసం మెగా రెడ్డి లక్ష రూపాయలు ఇచ్చారన్నారు. ఇప్పుడు టెంపుల్ వెనకాల ఉండే రూములు కన్స్ట్రక్షన్ కోసం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరడంతో మేఘ రెడ్డి సానుకూలంగా స్పందించి, అతి త్వరలో నిర్మాణానికి అయ్యే ఖర్చు ఇస్తానని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్, పి బ్రహ్మాచారి, ఐక్య సంఘం రాష్ట్ర నాయకులు సత్యనారాయణ చారి, డి. రాము ఆచారి, టెంపుల్ అధ్యక్షులు వి. చెన్నయ్య చారి, ఎన్. మాధవాచారి, పి వెంకటాచారి, గంగాధర్ ఆచారి, మురళీధర్ ఆచారి, నాగరాజు ఆచారి, సురేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం నాడు తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి నాయుడు ప్రొఫెసర్ జయశంకర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలలు అలంకరించి సాయుధ బలగాల గౌరవ వందనాల మధ్యన ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17న భారతదేశ యూనియన్ నందు విలీనమై 76 సంవత్సరాల పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైక్యత దినోత్సవం ప్రజలకు విద్యార్థులకు ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం గురించి రాష్ట్ర అవతరణకు ఎంతోమంది మహానుభావుల ప్రాణత్యాగాలు అర్పించారు తెలుసుకోవాలని జాతీయ సమైక్యత దినోత్సవం గురించి అందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి తాజుద్దీన్ ,డిఎస్పి ఆనంద రెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, అప్పలనాయుడు, ఎస్బిఐ ఇన్స్పెక్టర్ మధుసూదన్, డిసిఆర్బి, ఎస్బిబి ,ఐటి కోర్, ఫింగర్ ప్రింట్స్, ఎస్సైలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి జి ల్లెల చిన్నారెడ్డి



హాజరయ్యారు పట్టణ అధ్యక్షులు చీర చందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు జి సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఎందరో వీరులు వీరవనితలు పణంగా పెట్టి నడిపించిన పోరాట ఫలితమే ఈ జాతీయ సమైక్యత దినోత్సవం అని హైదరాబాద్ ప్రజల కోసం నిజాం మెడలు వంచిన తరుణమని సర్దార్ వల్లభాయ్ పటేల్ నెహ్రూ సారథ్యంలో నిజాం పాలన అంతమైందని ఈ రోజున నే మనకు స్వతంత్రం లభించిన రోజని ఆయన అన్నారు ఈరోజు ను దేశ ప్రజలందరూ గుర్తించుకోవాలని ఆయన అన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు ,అమరచింత మండల పరిధిలో వివిధ కార్యాలయాలలో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఆత్మకూరు మండల తాసిల్దార్ కార్యాలయం నందు రాజు, ఎంపీడీవో కార్యాలయం బంగారు శ్రీనివాసులు, మున్సిపల్ కార్యాలయం నందు చైర్మన్ గాయత్రి రవికుమార్, వివిధ గ్రామాలలో గ్రామ సర్పంచులు, జెండా ఆవిష్కరణ చేశారు .ఈ సందర్భంగా జాతీయ సమైక్యత గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, ఎంపీడి ఓ వెంకటేశ్వర్లు,రేచింతల పి ఏ సి ఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో.. మండల తాసిల్దార్ కార్యాలయం నందు షేక్ చాంద్ పాషా, మున్సిపల్ నందు చైర్మన్ మంగమ్మా నాగభూషణం గౌడ్ ,మరియు వివిధ కార్యాలయాలలో అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంలో జాతీయ సమైక్యత వేడుకలను అధికారులు ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీపీ కమలేశ్వరరావు తాసిల్దార్ కార్యాలయం దగ్గర తాసిల్దార్ వరలక్ష్మి ఆ గ్రామ పంచాయతీల దగ్గర సర్పంచులు జెండాలు ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు మౌలానా బి తూముకుంట చైర్మన్ రామన్ గౌడ్, మండల రైతు బంధు అద్యక్షులు మల్లయ్య యాదవ్ సర్పంచులు మౌలాలి రఘునాథరెడ్డి విజయ్ కుమార్ ఎద్దుల అరుణ సురేందర్ రెడ్డి నరసింహారెడ్డి మానస మౌలాలి రాణి రామచందర్ నాయకులు కిరణ్ గౌడ్ ఎంపీ ఓ బద్రీనాథ్ నాయక్, ఏపీవో శేఖర్ గౌడ్ జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్ అమీర్ డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీకాంత్, జూనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర , ఆర్ఐ కురుమూర్తి పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



పలు ఆలయాల్లో వైభవంగా పత్యేక పూజలు

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి కృష్ణా జలాలను కళాశాలలతో తీసుకొచ్చి గ్రామాల గుండా భక్తిశ్రద్ధలతో ర్యాలీ చేసి అంగరంగ వైభవంగా అభిషేకాలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతమ్మ,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,కురుమూర్తి దేవస్థాన పాలక మండలి సభ్యులు గోపిస్వామి,సర్పంచులు రామ్ నారాయణ,శివశంకర్,కురుమూర్తి,వాకిట బ్రహ్మమ్మ సత్యం,ఎంపిటిసిలు,సీనియర్ నాయకులు నాగన్న యాదవ్, పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా శాతర్ల భాస్కర్ నాయుడు నియామకం



నవతెలంగాణ -రేవల్లి

రేవల్లి మండల, వనపర్తి నియోజకవర్గ కాకతీయ, ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రాల్లో గతంలో ఉవ్వెత్తున ఎగసిపడే కెరటంలా ప్రజా పోరాటాలు చేసిన పోరాట యోధుడు శాతర్ల భాస్కర్ నాయుడు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ గుర్తించి, మండల స్థాయినుంచి జిల్లా, స్థాయి జిల్లా నుంచి ఇవ్వాళ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా నియామకం చేశారు. రేవల్లి మండలం నుంచి ఏకైక వ్యక్తిగా, వనపర్తి జిల్లా నుంచి ఎన్నికైన ఏకైక వాల్మీకి బోయ సామాజికవర్గ నాయకునిగా నిలవడం చాలా ఆనందదాయకంగా ఉన్నదని అ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శాతర్ల భాస్కర్ నాయుడు ఒక సమావేశంలో మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన నా మండల, నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్ కర్నూల్
సోమవారం | సెప్టెంబర్ 18, 2023 | www.navatelangana.com

నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ

బిజినేపల్లి : మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయలో 2024-25 విద్యాసంవత్సరం 9వ, పదకొండవ తరగతులలో ఖాళీగా వున్న సీట్లలో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఫారాలను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి తొమ్మిదవ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్షకు హాజరు కాబోయే అభ్యర్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ 01.05.2009 నుంచి 31.07.2011 తేదీల మధ్య జన్మించి ఉండాలని, పదకొండవ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో చదువుతూ 01.06.2007 నుంచి 31.07.2009 తేదీల మధ్యలో జన్మించి ఉండాలని పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఏదేని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు ఉచితంగా www.navodaya.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో 31.10.2023లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. అలాగే వారి తల్లిదండ్రుల నివాసం ఉమ్మడి జిల్లాలోనిదై వుండాలని, రెండు తరగతుల ప్రవేశ పరీక్ష 10.02.2024 న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

అచ్చంపేట : మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో పెద్దమ్మ పండుగ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తుండగా విద్యుత్ షాక్‌తో రామస్వామి(45) మరణించాడు. పెద్దమ్మ పండుగ, వినాయక చవితి పండగ పూట ఆ కుటుంబంలో, గ్రామంలో విషాదం నెలకొంది. భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిద్దాపూర్ ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపారు. మృతునికి కొడుకు, కూతురు ఉన్నారు.

బైక్‌పై నుంచి పడి వ్యక్తికి గాయాలు

కోడేరు : మండల, గ్రామ సమీపంలో కోడేరు గ్రామానికి చెందిన మూడిండ్ల దానయ్య కుమారుడు చింటూ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు బైకు పైనుంచి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డు వెంబడి వెళ్తున్న కొందరు అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు.

చిన్నారి మృతదేహం లభ్యం

బిజినేపల్లి : భార్యాభర్తల మధ్య గొడవతో తమకు పుట్టిన నలుగురు పిల్లలను కేఎల్ఐ కాలువలతోసి తాను ఆత్మహత్యానికి పూనుకున్న విషయం తెలిసింది. కాగా స్థానికుల సహాయంతో ముగ్గురు చిన్నారుల మృతదేహాలను అదే రోజు బయటకు తీయగా మార్కండేయ అనే 7నెలల బాబు గల్లంత య్యాడు. పోలీసులు రిస్క్ టీం సిబ్బంది వెతకడంతో చివరిగా ఆదివారం మండలంలోని శాఖలోని చెరువు ప్రాంతంలో చిన్నారి మృతదేహం లభించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

గురుకులాలలో స్పాట్ అడ్మిషన్లు

అచ్చంపేట రూరల్ : వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన 15 సాంఘిక సంక్షేమ గురుకులాలలో 5 నుండి 9వ తరగతులలో 2023-2024 సంవత్సరానికి మిగులు సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు సెప్టెంబర్ 23న కల్పిస్తున్నట్లు గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారిని కే.వనజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటీజీ సెట్, బీఎల్‌వీ సెట్ పరీక్ష రాసి సీటు పొందని ఎస్సీ విద్యార్థులు ఇట్టి స్పాట్ అడ్మిషన్లకు అర్హులు అని పేర్కొన్నారు. వికలాంగులు, తల్లి లేదా తండ్రి లేని ఎస్సీ విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. స్పాట్ అడ్మిషన్లు చేరేందుకు వచ్చేవారు ప్రవేశ పరీక్షలు హాల్ టికెట్ తప్పని సరిగా తమ వెంట తీసుకురావాలని, అలాగే తల్లిదండ్రులు లేని విద్యార్థులు మరణ ధ్రువీకరణ పత్రాలు తీసుకొని సెప్టెంబర్ 23న తెలంగాణ సాంఘిక సంక్షేమ వసతి గృహము/బాలుర జూనియర్ కళాశాల, జయప్రకాష్ నగర్ (కల్వకుర్తి)లో జరిగే స్పాట్ అడ్మిషన్లకు ఉదయం 9గంటల లోపు హాజరుకావాలని ఆమె సూచించారు.

కందనూలు క్రీడాకారిణికి బంగారు పతకం

కందనూలు : హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం నిర్వహించిన ఓజోన్ మారథాన్ రన్‌లో భాగంగా 10కిలోమీటర్ల పరుగు పందెంలో నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన దొంతు భాగ్యలక్ష్మి గోల్డ్ మెడల్ సాధించిందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. బంగారు పతకం సాధించిన భాగ్యలక్ష్మికి రూ.10వేల నగదు ప్రోత్సాహకంతో పాటు వెయ్యి రూపాయలు విలువ చేసే డెకాథ్లాన్ వోచర్‌ను బహుమతి రూపంలో పొందినట్లు ఆయన తెలిపారు. భాగ్యలక్ష్మి ఓజోన్ మారథాన్ రన్‌లో బంగారు పతకం సాధించడం పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి యాదవ్, కోశాధికారి విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు , సభ్యులు శివ కుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణు, క్రీడాకారుల తల్లిదండ్రులు, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

అల్పాహారం 70వేల మంది విద్యార్థులకు లబ్ది

అచ్చంపేట : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉదయం పౌష్టికమైన అల్పాహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దసరా పండుగ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పంపిణీ చేయాలని విద్యాశాఖ కార్యదర్శి వాకటి కరుణ అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఇప్పటికే మధ్యాహ్న భోజనం, రాగి జావ అమలు చేస్తుంది. ఇప్పుడు అల్పాహారం పంపిణీ చేయాలని నిర్ణయాన్ని ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు స్వాగతిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, హైస్కూల్ మొత్తం 813 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటి పరిధిలో 69,300 పైగా విద్యార్థులకు లబ్ది చేకూరుతుంది. అల్పాహార పథకం పకడ్బందీగా అమలు చేయాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు దుర్మరణం

కల్వకుర్తి : మండల పరిధిలోని మార్చాల గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందారు. మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లి గ్రామానికి చెందిన నాగయ్య, పార్వతమ్మ అనే దంపతులు మోటార్ సైకిల్‌పై కల్వకుర్తి నుంచి బోయిన్‌పల్లి గ్రామం వైపు వెళ్తుండగా అతి వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. భార్యభర్తలు ఒకేసారి మృతి చెందడంతో వారి కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.


ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి

కందనూలు : ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో విరాట్ విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జీ మాట్లాడుతూ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలన్నారు. అనంతరం జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణుల సంఘాల నాయకులతో కలిసి ఆయన భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారి జనార్ధన్, పట్టణ విశ్వబ్రాహ్మణుల వివిధ సంఘాల నాయకులు బి.జయప్రకాష్, నారాయణచారి, పాండుచారి, రవీంద్రాచారి, శేఖర్ చారి, అశోక్ చారి, ప్రసాద్ చారి, రమాకాంత్ చారి, మన్యం చారి, శేఖర్ చారి, గోపి చారి, శ్రీను చారి, సురేందర్ చారి, విష్ణు చారి, బాలరాజు చారి, గోపాల్ చారి, రవి చారి, దక్షిణామూర్తి చారి, విరసత్యం చారి, రాజు చారి, లోకే చారి, బి.సతీష్ చారి, శ్రీనివాసులు చారి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వంగూరు : మండలంలోని జాజాల గ్రామంలో రూ.25లక్షల వ్యయంతో సీసీ రోడ్ల పనులు చేయిస్తున్నట్లు సర్పంచ్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాజాల గ్రామంలో మొదటి వార్డులో సీసీ రోడ్డు పనులు చేయిస్తున్నామన్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా, వీధి లైట్స్ విషయంలో ముందుండి ఎలాంటి ఇబ్బందులు ప్రజలకు కలగకుండా చూసుకుంటున్నామన్నారు. ఇకముందు కూడా జాజాల గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, కల్పన, లక్ష్మయ్య, రాజిరెడ్డి, చిట్టెమ్మ ఉన్నారు.

చంద్రబాబు నాయుడు అంటేనే.. అభివృద్ధి సంక్షేమం



అచ్చంపేట : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అంటేనే అభివృద్ధి, సంక్షేమని అచ్చంపేట టీడీపీ ఇన్చార్జి డాక్టర్ మోపతయ్య అన్నారు. చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు చేయాలని ఆదివారం పట్టణంలోని భ్రమరాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉప్పునుంతల మండల అధ్యక్షులు కాశన్న, అమ్రాబాద్ మండల అధ్యక్షుడు ఇస్మాయిల్, టీడీపీ నాయకులు సందూరి శ్రీను, ఆంజనేయులు, రామనాథం, ఎట్టయ్య, నిరంజన్, తిరుపతయ్య, జోగు అంజయ్య, వెంకటాచారి, ఉన్నారు.

మళ్లీ జీపీ కార్మికుల సమ్మెబాట !!



కందనూలు : ప్రభుత్వం గ్రామ పంచాయతి కార్మికుల ఎలాంటి డిమాండ్లు పరిష్కరించకపోవడంతో మళ్లీ సమ్మెబాట పట్టాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ పిలుపునిచ్చారు. జిల్లాలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం గ్రామపంచాయతీ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామ పంచాయతీ కార్మికులు 34రోజులు సమ్మెను కొనసాగించి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ మాట మేరకు సమ్మె విరమించిన విషయం తెలిసినదే. కానీ ఈరోజు వరకు కార్మికుల ఎలాంటి డిమాండ్లు పరిష్కారం కాకపోవడం వలన మళ్లీ సమ్మెబాట పట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ మండల అధ్యక్షులు, కార్యదర్శిలతో అభిప్రాయాలు సేకరించి వారి అభిప్రాయాల మేరకు సమ్మె నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు మండల సుల్తాను ఎండి.హబీబ్, రామకృష్ణ, శంకరయ్య, కొండయ్య, సుబ్బయ్య, కురుమయ్య, చిట్టెమ్మ పాల్గొన్నారు.

రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్యలోకి..

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



కందనూలు : 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగంగా మారి భూస్వాముల, రాచరిక పరిపాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు, జిల్లా ప్రజలకు తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వ తరపున తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి గా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల ఏండ్ల చరిత్రలో ఎంతోమంది పాలించారు. భూస్వాముల దగ్గర బానిసలుగా బతకాల్సిన పరిస్థితులను ఎదిరించి నిలవడానికి ఎన్నో పోరాటాలు చేయాల్సి వచ్చిందన్నారు. అందులో ముఖ్యమైనదే 1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. అప్పటి పోరాటంలో ఎందరో ప్రాణాలను కోల్పోయారన్నారు. రైతాంగ పోరాట సమయంలోనే 1947లో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. 1947 నాటికి 500సంస్థానాలు ఇండియన్ యునియన్‌లో కలిసిపోయాయి. కాని హైదరాబాద్, జునాఘడ్, కాశ్మీర్ మాత్రం స్వతంత్రంగా ఉండేందుకు ఇష్టపడ్డాయి. అప్పటి హైదరాబాద్ సంస్థాన పాలకులు తన పాలనలో ఉన్న తెలంగాణలోని అప్పటి 8 జిల్లాలు నల్లగొండ, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, అత్రఫ్ బల్దా(హైదరాబాద్), మహారాష్ట్రలోని నాందేడ్, ఔరంగాబాద్, ఉస్మానాబాద్, పర్బనీ, బీడ్, కర్ణాటకలోని గుల్బర్గా, బీదర్, రాయచూర్‌ను కలిపి ఒక ప్రత్యేక దేశంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కానీ సంస్థానంలోని ప్రజలకు మాత్రం ఆనాటి వీరయోధుల త్యాగఫలంతో భారతదేశంలో తెలంగాణ అంతర్భాగంగా మారి మువ్వన్నెల జెండా రెపరెపలాడిందన్నారు. అందుకు నిదర్శనంగానే తెలంగాణ జాతీయ దినోత్సవ వేడుకలను రాష్ట్రమంతటా ఘనంగా జరుపుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంత కుమారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, ఎస్పీ కే.మనోహర్, అదన పు ఎస్పీలు రామేశ్వర్, భరత్, అదనపు కలెక్టర్ సీతారామారావు, కలెక్టర్ సతీమ జి మహేశ్వరి ఉదయ్‌కుమార్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, గుడిపల్లి నిరంజన్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే

అచ్చంపేట రూరల్ : జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు రాజరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య పాలనలోకి వచ్చిన రోజని, నిరంకుశత్వంపై సమైక్యంగా పోరాడి విజయం సాధించిన రోజని పేర్కొన్నారు. తెలంగాణ అంటేనే గంగా, యమునా, తెహజీబ్ సంస్కృతి ఉన్న రాష్ట్రం అని, నిజాం కాలం నుంచి కూడా హిందూ-ముస్లీం బాయి బాయి అంటూ గొప్పగా కలిసి బతికిన ప్రాంతమ న్నారు. నాటి జాగీర్దార్లు, పాలకుల అరాచకాలకు వ్యతిరేకంగా అన్ని మతాలు, ప్రాంతాల వాళ్లు కలిసి సాయుధ రైతాంగ పోరాటాన్నీ నిర్మంచి, నిరంకుశత్వా న్ని నిర్మూలించిన రోజుగా పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఐశ్వర్య గణపతికి నీడ కరువు

- దేశంలోనే అతిపెద్ద ఏకశిలా లంబోదరుడు
- ఆవంచ ఏకశిలా గణేశుడికి 880 ఏళ్ల చరిత్ర
- చాళుక్య తైలంపుడి హయాంలో నిర్మాణం
- తండ్రి మరణంతో అర్థాంతరంగా నిలిపివేత



తిమ్మాజీపేట : దేశంలోనే అతిపెద్ద వినాయక విగ్రహానికి మందిర నిర్మాణం వాయిదా పడుతూనే ఉంది. విగ్రహానికి మందిరం నిర్మించాలని అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతున్న ఒక్క అడుగు ముందుకు పడడం లేదు. నిర్మాణం జరుగుతుందని గంపెడు ఆశలు పెట్టుకున్నా భక్తులు ఆశలు అడియాసలు అవుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలంలోని ఆవంచ గ్రామంలో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ నిరాదరణకు గురవుతుంది. మందిర నిర్మాణానికి ట్రస్టు ఏర్పాటైన ఫలితం మాత్రం శూన్యం. విగ్రహం చరిత్రను పరిశీలిస్తే సుమారు 800 ఏళ్ల క్రితం క్రీ.శ.1140లో ఈ విగ్రహాన్ని తైలంపూడు అనే రాజు చెక్కించాడు. ప్రస్తుతం గుల్బర్గా జిల్లాగా పిలవబడుతున్న ప్రాంతం అప్పుడు బాదామి రాజ్యాంగ ఉండేది. దీనిని విక్రమాదిత్యుడు అనే రాజు పశ్చిమ చాళుక్యుల వంశానికి చెందిన ఆయనకు ఇద్దరు కుమారులు చాళుక్యులు తెలంగాణ ప్రాంతాన్ని 200ఏళ్లు పాలించారు. ఈ క్రమంలో ఆయన రెండో కుమారుడు తైలంపూడు సామంత రాజుగా మన ఉమ్మడి జిల్లాలోని కందూరు రాజధానిగా చేసుకొని ఈ ప్రాంతాన్ని పాలించాడని నానుడి. క్రీ.శ.1113లో రాజధానిని ఆవంచకు మార్చారు. బాదామి రాజధాని వాతాపిలో 30 అడుగుల గణపతి విగ్రహం ఉండేది. అదే తరహాలో ఆవంచలో 30 అడుగులు చెక్కించడం ప్రారంభించాడు. అయితే ఆ సమయంలో అతని తండ్రి మరణించాడన్న సమాచారంతో అతను వాతాపీకి తరలి వెళ్ళాడు. ఆ తర్వాత అతను ఇక్కడికి రాకపోవడంతో విగ్రహం అసంపూర్తిగా మిగిలిపోయింది. దీనితోపాటు మందిర నిర్మాణం జరగలేదు. ఈ క్రమంలో కొన్నేల క్రితం విషయం తెలుసుకున్న హైదరాబాద్‌కు చెందిన కొందరు భక్తులు మందిర నిర్మాణం కోసం వచ్చారు. ఆరేండ్ల క్రితం భారీగా పూజలు నిర్వహించారు. ఈ గణపతికి ఐశ్వర్య గణపతిగా నామకరణం చేశారు. మందిర నిర్మాణ నమూనాను రూపొందించారు. పూణే కేంద్రంగా నడుస్తున్న ఉత్తరాది చారిటబుల్ సేవ ట్రస్ట్ సంస్థ మందిరం నిర్మాణానికి ముందుకు వచ్చింది. వారు ఆలయ నిర్మాణం చేపడతామని తెలిపారు. ప్రధాన మందిరంతో పాటు ఆలయ ట్రస్టు 28 మందిరాలు నిర్మించాలని నిర్ణయించారు. అయితే మందిరం నిర్మాణానికి మాత్రం నోచుకోవడం లేదు. ఆ సంవస్థ సీఈవో వినాయక చవితి సందర్భంగా గత కొన్ని ఏళ్లుగా ఇక్కడ ఐశ్వర్యం గణపతికి ప్రత్యేక హోమాలు నిర్వహిస్తుంటాడు. ఈ సందర్భంగా సుమారు 8కోట్లతో మందిరాన్ని నిర్మిస్తామన్నారు. కాలక్రమంలో ఏళ్లు గడుస్తున్నా గణపతి మాత్రం ఆరుబయటే ఉన్నాడు. ఇక్కడ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా ఇక్కడ అభివృద్ధి చెందే అవకాశం ఉన్నది. భారీ గణపతి చరిత్ర తెలుసుకుంటున్న భక్తులు ఇంటర్నెట్‌లో చూసి ఇక్కడికి వస్తున్నారు. ఇటీవల ఇక్కడ కొందరు కళాకారులు పాటలను చిత్రీకరించారు. విఘ్నాలను తొలగించే ఆ ఏకదంతుడికి మాత్రం ఆలయ నిర్మాణానికి విఘ్నాలు తప్పడం లేదు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కమ్యూనిస్టుల సొంతం

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పి.అబ్దుల్లా ఖాన్



కందనూలు : భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాని కమ్యూనిస్టుల సొంతం అని బీజేపీకి సంబంధం లేదని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పి.అబ్దుల్లా ఖాన్ అన్నారు. ఆదివారం వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సాయిధ రైతాంగ పోరాట దినోత్సవం బస్టాండ్ సెంటర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం దున్నేవాడికి భూమి కావాలని, మహిళల మానప్రాణాలను దోచుకున్న భూస్వామ్య రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు 4వేల మంది అమరులయ్యారన్నారు. సాయుధ రైతాంగ పోరాటంలో ఏ ఒక్క బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్త మరణించాడో బీజేపీ నాయకులు చెబితే బాగుంటుందన్నారు. సాయుధ రైతాంగ పోరాటానికి సంబంధం లేని బీజేపీ విమోచన దినమంటూ హిందూ, ముస్లింల మధ్య తగాదాలు పెంచే విధంగా ప్రయత్నం చేస్తున్నదన్నారు. 17న ఈ రోజు అమిత్ షా ఏ మొహం పెట్టుకొని తెలంగాణ విమోచన దినోత్సవ సభకు వస్తున్నాడన్నారు. ఏర్పాటైన తెలంగాణకు కూడా విభజన హామీలు అమలు చేయలేని బీజేపీ సాయుధ రైతాంగ పోరాటం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటం ముమ్మాటికి కమ్యూనిస్టులదేనని ఆ త్యాగాలు కూడా కమ్యూనిస్టులవేనన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్, మండల నాయకులు కుర్ర నవీన్, శ్రీకాంత్, యాదగిరి గౌడ్, రమేష్, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, శశి పాల్గొన్నారు.

తెలకపల్లి : తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ విధానాలను తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తా నుండి గడ్డంపల్లి గ్రామంలోని తెలంగాణ సాయుధ పోరాటయోధులు లింగోజి రావు స్తూపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గోపాసు లక్ష్మణ్, మండల నాయకులు విజయ గౌడ్, నందిపేట భాస్కర్, గోరేటి కాశన్న, అబ్బాస్, వెంకట లక్ష్మయ్య, బాబు, నిరంజన్ పాల్గొన్నారు.

వంగూరు : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా వంగూరు మండలంలోని అన్నారం గ్రామంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట జెండా ఆవిష్కరించుకొని బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు చింతాంజనేయులు ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాలు తిరుగుతూ వంగూరు మండల కేంద్రంలో ముగించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బాలస్వామి, మండల కార్యదర్శి సభ్యులు శివరాములు, శీను, అశోక్, సీనియర్ నాయకులు బాలీశ్వర్, నాయకులు సాయిలు, రామచంద్రం పాల్గొన్నారు.

అంగన్వాడిలకు కనీస వేతన చట్టం అమలు చేయాలి : సీఐటీయూ



తెలకపల్లి : కనీస సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం అంగన్వాడి ఉద్యోగులకు వేతనం చట్టాన్ని అమలు చేసి కనీసం వేతనంగా అంగన్వాడీ టీచర్లకు రూ.26వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు మందుల ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అంగన్వాడీ హెల్పర్స్ అండ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు సీఐటీయూ మద్దతు తెలిపి మాట్లాడుతూ అంగన్వాడీల సేవల వల్ల మాతా, శిశు మరణాలు తగ్గాయని, గర్భిణీలకు, కౌమార బాలికలకు పోషకాహారం అందిస్తూ వారి ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపరచడానికి అంగన్వాడీలు కృషి చేస్తున్నారన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించడం వల్ల ఉద్యోగుల జీవన ప్రమాణాలు పెరిగి వారు మరింత సేవలు సమాజానికి అందించగలరన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ నాయకులు చంద్రకళ, ప్రభావతమ్మ, సులోచన పాల్గొన్నారు

బల్మూరు : అంగన్వాడిలా సమస్య సందర్భంగా సమ్మె నిర్వహిస్తున్న విషయం తెలిసి కూడా అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో 7వ రోజు నిరవధిక సమ్మె కొనసాగింది. సమ్మెలో భాగంగా అంగన్వాడి టీచర్లు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లీలావతి, జయప్రద, భాగ్య, సునీత, పుష్పలత, ఇందిరమ్మ, పోచమ్మ, పార్వతమ్మ, సుగుణ, పద్మ, బాలమణి, కృష్ణమ్మ మాణిక్య అనిత, ఝాన్సీ, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో గత కొన్ని రోజుల నుంచి నిరసన చేస్తున్న అంగన్వాడి టీచర్లకు ఆదివారం కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, నాయకులు సాయిరాం రెడ్డి, రామకృష్ణ, రాజు, పుట్ట రాము, శాంతయ్య ఉన్నారు.

బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



కోడేరు : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ దగ్గర రాజీవ్ గాంధీ సభా ప్రాంగణంలో విజయభేరి భారీ బహిరంగ సభ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇట్టి సభకు ముఖ్య అతిథులుగా సోనియా గాంధీ, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరవుతున్నారు. ఇట్టి సభకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కోడేరు మండల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

వంగూర్ : మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ ప్రాంతంలో జరిగే విజయభేరి బహిరంగ సభకు మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్ గౌడ్, జనార్ధన్, శివ శంకర్, చంద్రయ్య, సత్యనారాయణ, శ్రీను, జంగయ్య, శ్రీశైలం, చంద్రశేఖర్, అజయ్, కృష్ణయ్య ఉన్నారు.

బిజినేపల్లి : మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ విజయభేరికి భారీగా జనం తరలినట్లు మండల నాయకులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు బయలుదేరారని తెలిపారు. గుడ్లనర్వ గ్రామం నుంచి దాదాపుగా 300మంది కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగ సభకు బయలుదేరారని గ్రామ అధ్యక్షులు లేట్ల బాలస్వామి, కిసాన్ మండల అధ్యక్షులు రామగుల్ల మన్యం, సంజీవ తెలిపారు.

కొల్లాపూర్ రూరల్ : మండలంలో గల చుట్టుపక్కల గ్రామాల నుంచి హైదరాబాద్ తుక్కుగూడలో ఆదివారం నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు బయలుదేరారు.

ఉప్పునుంతల : మండలంలో అన్ని గ్రామాలలో ఆదివారం తుక్కుగూడలో జరగబోయే సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు రాయిచెడు గ్రామంలో సభకు వెళ్లారు. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వచ్చిందని పలువురు సోషల్ మీడియాలో ఒకరునీ ఒకరు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్‌లో జోష్ పెరిగిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఊరుకొండ : కాంగ్రెస్ ముఖ్య నేతల సమక్షంలో తుక్కుగూడలో నిర్వహిస్తున్న విజయభేరి భారీ బహిరంగ సభకు మండల కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం భారీగా బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ నాయక్, వెంకటయ్య గౌడ్, అయ్యూబ్ పాషా, వీరస్వామి, మల్లేష్, గోపాల్, సమ్మీ, అంజి, అరిఫ్, దయాకర్, నాగరాజు, కాంగ్రెస్, కార్యకర్తలు భారీగా వెళ్లారు.

కృష్ణమ్మ నీటి కళశాలతో స్వామి వారి చెంతకు



అచ్చంపేట రూరల్ : పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా విడుదలైన కృష్ణమ్మ జలాలతో అచ్చంపేట నియోజకవర్గంలోని దేవ, దేవతల పాదాలు కడుగుతున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని లింగాల రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కృష్ణమ్మ జలాలతో స్వామివారి పాదాలను అర్చకులు కడిగారు. అచ్చంపేట పట్టణంలోని లింగాల చౌరస్తా నుండి శ్రీ వెంకటేశ్వర ఆలయం వరకు కృష్ణమ్మ నీటితో కూడిన కళశాలతో ఆలయం వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోనీ అన్ని గ్రామాలలో కూడా పెద్ద మొత్తంలో రైతులను భాగస్వామ్యం చేస్తూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చెయ్యాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా విడుదలైన కృష్ణమ్మ జలాలతో స్వామివారి పాదాలనే కాదు రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి అనుగ్రహంతో అచ్చంపేట నియోజకవర్గంలోని రైతులు, ప్రజల పాదాలను అడుగుతామన్నారు. కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బలుస అరుణ, జడ్పీటీసీ సభ్యులు మంత్రియ నాయక్, రాంబాబు నాయక్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శైలజ, కౌన్సిలర్లు గోపిశెట్టి శివ, గడ్డం రమేష్, మను పటేల్, పట్టణ అధ్యక్షులు పులిజాల రమేష్, నాయకులు గోపాల్ నాయక్, రేవల్లి ఉసేన్, ఆంజనేయులు, శంకర్ మాదిగ, గండికోట శ్రీను, తిరుపతి పాల్గొన్నారు.

కందనూలు : ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాలలో కృష్ణా జలాలతో దేవుళ్ళకు పాదాభిషేకం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలోని 17వ వార్డ్ హనుమాన్ గుడిలో కృష్ణమ్మ జలాలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్ గౌడ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పటేల్ కృషి వల్లే తెలంగాణకు విముక్తి



అచ్చంపేట రూరల్ : తెలంగాణ విముక్త అమృతోత్సవాల సందర్భంగా అచ్చంపేట పట్టణంలో ఆదివారం ఘనంగా జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అచ్చంపేట ప్రఖండ అధ్యక్షులు పి.వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా కూడా తెలంగాణకు స్వాతంత్రం రాలేదని, ఆనాటి భారత హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితంగా హైదరాబాద్ స్టేట్‌పై పోలీసు చర్య జరిగి నిజాం ప్రభువు లొంగిపోయిన తర్వాత తెలంగాణ ప్రాంతం విముక్తి అయి భారతదేశంలో విలీనమైందన్నారు. కార్యక్రమంలో నారాయణ, సుధాకరయ్య, శివాచారి, మహేశ్వరి, కమలాకర్, నాగేశ్వర్, గోపాల్, రమేష్ చారి, విష్ణుమూర్తి, కుమారస్వామి, నరసింహమూర్తి, సతీష్ మాదిగ, పుట్ట శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, నాగరాజు, లక్ష్మీ నరసింహ, రామోజీ, కేతేపల్లి వెంకటేష్, శేఖర్ పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో పెరియార్ జయంతి



కొల్లాపూర్ రూరల్ : నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండల కేంద్రంలో నీ ఎన్మనబెట్ల గ్రామంలో బీఎస్పీ గ్రామ అధ్యక్షులు మంచాల వెంకటస్వామి అధ్యక్షతన పెరియార్ ఇవి.రామస్వామి నాయకర్ 144వ జయంతి సందర్భంగా పెరియార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్లాపూర్ మండల అధ్యక్షులు పోతుగంటి బాలకృష్ణుడు హజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సలకర్ వర్మ, సీనియర్ నాయకులు దాస్, గ్రామ ఉపాధ్యక్షులు మంచాల స్వామి, ప్రధాన కార్యదర్శి మహేష్, వంశీ, సూర్య వి.నాగరాజు, తేజ, రాజీవ్, సాయి చరణ్, రాధాకృష్ణ , గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ గద్వాల
సోమవారం 18 సెప్టెంబర్ 2023

హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండలం జవాయిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్లను ఆదివారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. గ్రామనికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీ.ఎం.కేసీఆర్ గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నారని, పల్లెల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామాభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలమూరు - రంగారెడ్డి కృష్ణాజిల్లాలతో ..

సీఎం కేసీఆర్ కృష్ణా జలాలను పల్లెలకు తెచ్చేందుకు ఎన్నో కుట్రలను చేదించి మన కలల ప్రాజెక్ట్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతికి అంకితం చేసిన సందర్భంగా ఆదివారం సింగోటం గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామీ వారికి కృష్ణా జలాలతో పాదాభిషేకం చేసి, పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి అధ్వర్యంలో గ్రామ గ్రామాన కృష్ణా జలాలతో దేవుళ్లకు పాదాభిషేకం నిర్వహించారు.



విశ్వబ్రాహ్మణులకు పెద్ద పీట

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



జోగులాంబ గద్వాల : విశ్వబ్రాహ్మణులకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసి ఆదరిస్తున్నదని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ఆదివారం విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ హాల్లో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని , విశ్వబ్రాహ్మణులకు పెద్ద పీట వేసి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విరాట్ విశ్వకర్మ గురించి వివరిస్తూ ఋగ్వేదంలోను , కృష్ణ యజుర్వేదంలోను , శుక్ల యజుర్వేదంలో విశ్వకర్మను సృష్టి కర్తగా చెప్పబడిందని పేర్కొన్నారు.అధర్వణ వేదంలో ఆహార ప్రదాతగా వర్ణించ బడిందని, పురుష సూక్తంలో విరాట్ పురుషునిగా కీర్తించబడినట్లు తెలి పారు. సహస్ర బాహుగా , సహస్ర చక్షుగా , సహస్ర పాదుడుగా , సహస్ర ముఖునిగా అన్ని వేదాలలో విశ్వకర్మ వర్ణించారు. సకల వేదముల ప్రకారం విశ్వకర్మయే సృష్టికర్త. వేదములు విశ్వకర్మను సర్వపాప సంహర్తగా పేర్కొన్నాయని పేర్కొన్నారు. సర్వ దిక్కులను పెరికించు దృష్టి కలిగిన అమితశక్తి కలవాడు కనుకనే ఋగ్వేదం ఆయనను భగవంతునిగా పరిగణి ంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, బీసీ సంక్షేమ అధికారి శ్వేతా ప్రియదర్శిని, ఈడీ ఎస్సీ కార్పోరేషన్ రమేష్ బాబు, డీపీ ఆర్ ఓ చెన్నమ్మ, ఏట భద్రప్ప, కరాటే సత్యం, నర్సింహ, రఘు, నాగరాజు వీరస్వామి, నర్సింహ చారి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



గట్టు : విశ్వకర్మ జయంతి వేడుకలను ఆదివారం గట్టులో ఘనంగా నిర్వహించారు. గట్టుతోపాటు వివిధ గ్రామాలకు చెందిన విశ్వబ్రా హ్మణ సోదరులు గట్టులో విశ్వకర్మ చిత్రపటాన్ని కాళికాదేవి ఆలయం నుంచి బస్టాండ్ వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కాళికాదేవి ఆలయం దగ్గర వివిధ గ్రామాలకు చెందిన విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. ప్రధాని నరేంద్ర మోడీ నూతనంగా ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన అనే పథకం ద్వారా చేతివృత్తుల వారికి చేయూత నిచ్చేందుకు నరేంద్ర మోడీ తీసుకువచ్చిన కొత్త పథకానికి విశ్వకర్మ సోదరులు ధన్యవాదాలు తెలుపుతూ మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ గట్టు మండల అధ్యక్షులు రాఘవేంద్ర చారి, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఆచారి, ఉపాధ్యక్షులు తిమ్మప్ప ఆచారి, వీరేశ్ ఆచారి, నరేందర్ ఆచారి, రమేష్ ఆచారి, విశ్వబ్రాహ్మణ సోదరులు శేఖరప్ప, మోనప్ప, జయ నర్సింలు, వెంకటేష్, మిట్టదొడ్డి వీరేష్, వీరన్న, గొర్లఖాన్ దొడ్డి బ్రహ్మయ్య, ఆరగిద్ద నరసింహ చారి, తుమ్మల చెరువు నరేంద్ర చారి మాచర్ల జనార్ధనా చారి, పెంచికలపాడు వీరేష్ ఆచారి, మోనయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు.

జెండావిష్కరణ



గట్టు : జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జే విజయ్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేష్ , జెడ్పీ కోఆప్షన్ మెంబర్ ఇమామ్ సాబ్ , ఎంపీటీసీ రంగస్వామి, బీఆర్ఎస్ నాయకులు అంగడి బస్వరాజ్ మేస్త్రి తిమ్మప్ప రాయపురం గోవిందు సిద్దు చంటి సోమ్లా నాయక్ గోపాల్ ప్రవీణ్ మహేష్ సుదర్శన్ దేవరాజు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : తెలంగాణ జాతీయ సమైక్య దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. అధికారకంగా జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రాల్లో, గ్రామాల్లోనూ అధికారులు , ప్రజాప్రతినిధులు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు , ఎంపీటీసీలు, సర్పంచులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ నాయకులు

గట్టు : సోమవారం నుంచి 22 వరకు కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా జరుపుతున్న ఐదు రోజుల ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టభద్దత ప్రధాన ఎజెండాగా ఉండేలా చూడాలని ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షులు బలిగెర యేసన్న డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్న ఆధ్వర్యంలో గట్టు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షను ఆదివారం కొనసాగించారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం వల్ల కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి భారం పడదని, ఆర్థిక భారం అసలే ఉండదని, అదనంగా రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం కూడా లేదని అన్నారు. బీజేపీ 30 ఏళ్లుగా ఇచ్చిన హామీనే అమలు చేయాలని కోరుతున్నాం...గొంతెమ్మ కోరికలేమి కాదని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయడంతో ఏ వర్గానికి నష్టం జరగదని అన్నారు. సోమవారం నుంచి ప్రారంభించనున్న ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో మొదటి బిల్లుగా ఎస్సీ వర్గీకరణను ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ చిత్తశుద్ధి చూపకపోవడం వల్లే ఆలస్యం అవుతుందని అన్నారు. సాక్షాతూ ప్రధానమంత్రి హామీ ఇచ్చినప్పటికీ వర్గీకరణ జరగకపోవడం బీజేపీ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. బీజేపీ ఎస్సీ వర్గీకరణను ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. వర్గీకరణ చేయకపోతే దక్షిణ భారతదేశ వ్యాప్తంగా బీజేపీని రాజకీయంగా భూస్థాపితం అవుతుందని హెచ్చరి ంచారు. మాదిగలకు ఎన్ని హామీలు ఇచ్చారో ఎన్ని మాటలు చెప్పారో, ఎన్ని సార్లు మేనిఫెస్టోలలో పెట్టారో, ఎంత మంది నాయకులు మాట్లాడారో అన్ని వర్గాల ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని, మాదిగలను మోసం చేస్తే వచ్చే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తుంటే ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మాట్లాడకపోవడం దుర్మార్గమని అన్నారు. వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల గ్రామ కో ఆప్షన్ మెంబర్ పిలిప్, బండారి సురేష్ , లిక్కి రెడ్డి, బండారి బాబు , విజయ్, రాజు , ప్రవీణ్ , నతానేలు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ సమైక్యత దినోత్సవానికి..

పాటుపడిన వారిని ఆదర్శంగా తీసుకోవాలి

- తెలంగాణ ఉపసభాపతి టీ. పద్మారావు గౌడ్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జాతీయ సమైక్యత దినోత్సవానికి పాటుపడిన ప్రతి ఒక్కరిని ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ ఉపసభాపతి టీ. పద్మారావు గౌడ్ అన్నారు. ఆదివారం జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా చరిత్రలో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉందని, 76 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారిందని, రాచరిక పరిపాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందన్నారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవంను ఘనంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం పొందిన సమయంలో దేశం రెండు రకాల పరిపాలన ప్రాంతాలుగా ఉండేదని, బ్రిటీష్ వారు ప్రత్యక్షంగా పరిపాలించిన బ్రిటీష్ ఇండియా ఒక భాగం, స్వదేశీ రాజుల పరిపాలనలో ఉన్న సంస్థానాలు రెండవ భాగం. గాంధీ నెలకొల్పిన సామరస్య విలువల వల్ల, జవహర్ లాల్ నెహ్రూ కల్పించిన విశ్వాసం వల్ల, మౌలానాఅబ్దుల్ కలాం ఆజాద్ పాదుకొల్పిన మతాతీత దేశభక్తి భావనల వల్ల, దేశానికి తొలి హోంమంత్రి అయిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ప్రదర్శించిన చాకచక్యం తో సంస్థానాలు భారతదేశంలో కలిసిపోయి దేశం ఏకీకృతమై భారతదేశం ఆవిష్కృతమైందన్నారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై నేటితో 76 సంవత్సరాలు పూర్తయ్యాయని, భారతదేశం నిర్మాణంలో తెలంగాణ భాగం పంచుకున్న ఈ రోజును జాతీయ సమైక్యతా దినంగా జరుపుకుంటున్నామన్నారు. ఆనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయని తెలిపారు. ఆదివాసీ యోధుడు కుమ్రం భీమ్, తన అమరత్వంతో చరిత్రను వెలిగించిన దొడ్డి కొమురయ్యలతో పాటు నాటి పోరాటానికి నాయకత్వం వహించిన మహనీయులు రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, వీర వనిత చాకలి ఐలమ్మ, ప్రజా ఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్, దేవులపల్లి వేంకటేశ్వర్ రావు, బద్దం ఎల్లారెడ్డి వంటి ప్రజానేతల త్యాగాలను సగర్వంగా స్మరించు కుందామన్నారు. అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నెలకొల్పిన సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజీ, మగ్దూం మొహియుద్దీన్, దాశరథి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతు, బండి యాదగిరి, షోయబుల్లాఖాన్ వంటి సాహితీమూర్తులకు ఘన నివాళులర్పిద్దామని సూచించారు. జాతీయ సమైక్యతా అంటే భౌగోళిక సమైక్యత మాత్రమే కాదని, ప్రజల మధ్య సమైక్యత. విభిన్న సంస్కృతుల మధ్య సమైక్యత. దేశం అనుసరిస్తున్న జీవనసూత్రం భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడడమే నిజమైన దేశభక్తి అన్నారు. 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో తెలంగాణ 60ఏళ్ల పాటు అస్తిత్వం కోసం ఉద్యమించిందన్నారు. నేడు స్వరాష్ట్రమై అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తూ, అనతికాలంలోనే దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం రూపుదాల్చిందని అన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, శాసన సభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు, ఇతర ప్రజా ప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. అందరికి మరొక్కసారి "జాతీయ సమైక్యత దినోత్సవం" సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలభవన్ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అనంతరం చిన్నారులకు ఉపసభాపతి మెమెంటోలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి ,ఎస్పీ సృజన ,అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ



మోహన్ రెడ్డి, డాక్టర్ అబ్రహం, మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సరోజమ్మ, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే తెలంగాణ అగ్రగామి : ఎమ్మెల్యే

జోగులాంబ గద్వాల : సెప్టెంబర్-17

తెలంగాణ జాతీయ సమైక్యత పురస్కరించుకొని ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎగురవేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ పోరాట వీరులను, జాతి నిర్మాతలను నిత్యం స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.ఎన్నో పోరాటలు చేసి సాధించుకున్న తెలంగాణ.. ప్రస్తుతం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు గర్వపడేలా జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోందని.. భావితరాలకు ఈ రోజు విశిష్టతను తెలియజే యాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలోకి అడుగుపెట్టి నేటికి 75 వసంతాలను పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను నిర్వహించు కుంటున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ అగ్రభాగాన నిలిచిందని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత, సమగ్రత ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తూ చరిత్రలో నిలిచిపోయేలా తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను నిర్వహించుకోవడం కేవలం కేసీఆర్ విశాల దృక్పథం వల్లే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ,మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్, రైతు బంధు జిల్లా సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జెడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్, వైస్ ఎంపీపీ సుదర్శన్



రెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ధరూర్ మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, బీఆర్ఎస్ నాయకులు, సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, రమేష్ నాయుడు, కోడిగుడ్ల సలాం, గద్వాల టౌన్, మండలం యూత్ అధ్యక్షులు గంజిపేట మధు, వేణు , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో ..

తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని" పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె. సృజన.. జిల్లా అదనపు ఎస్పీ ఎన్ . రవితో, డి. ఎస్పీ పీ. వేంకటేశ్వర్లు, సాయుధ దళ డీ ఎస్పీ ఇమ్మనియోల్‌తో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ హైదరాబాద్ ప్రాంతంను భారత యూని యన్‌లో విలీనం చేసే క్రమంలో స్వాతంత్ర్య సమర యోధులు చేసిన పోరాటం, ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య చేపట్టి హైదారాబాద్ ప్రాంతంను భారత యూనియన్‌లో కలిపేందుకు చేసిన ప్రత్యేక చొరువను కొనియాడారు. అనంతరం ఎస్పీ కార్యాలయ సిబ్బందికీ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ. ఓ సతీష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శివ కుమార్, గద్వాల్ సీ. ఐ శ్రీనివాస్, ఆర్ఐలు వెంకట్ ,హరీఫ్ ఎస్సైలు ఆనంద్, షుకూర్, విక్రమ్, చంద్రకాంత్, విజయ్ భాస్కర్ కార్యాలయ అధికారులు, ఐటీ , డీసీ ఆర్బీ, ఎస్బీ, విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి

- డీ ఎస్పీ పీ. వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని డీ ఎస్పీ పీ. వేంకటేశ్వర్లు సూచించారు. వినాయక చవితి, మిలాద్-ఉన్-నబీ పండుగలను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కె.సృజన ఆదేశాల మేరకు.. డీఎస్పీ అధ్వర్యంలో ఆర్.డీ.ఓతో కలసి గద్వాల్ పట్టణం లోని ప్యారడైజ్ ఫంక్షన్ హల్‌లో ఆదివారం శాంతిపరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, వివిధ మత పెద్దలను ఉద్దేశించి డీ ఎస్పీ మాట్లాడుతూ అన్ని మ తాల ప్రజలు సోదర భావంతో, శాంతియుత వాతావరణంలో పండు గలను జరుపుకుంటూ, మత సామరస్యానికి ప్రతీ కగా నిలవాలన్నారు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నచోటే అభివృద్ధి జరుగుతు ంద న్నారు. ఎన్నికలు సమీపిస్తు ండ టంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉన్నప్పటికీ ఏదేని చిన్న చిన్న సంఘ టనలు జరిగితే వాటిని రాజకీయలకు ముడిపెట్టొ ద్దన్నారు. ఏ వర్గం వారి కైనా ఇతరుల వల్ల ఇబ్బంది కర సమస్యలు తలెత్తితే, పరిష్కారానికై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్పా స్వతహాగా వ్యవహరించ కూడదన్నారు. ఇటీవల సోషల్ మీడి యా ద్వారా అసత్య ప్రచారాలు, ఇతరుల మనో భావాలు దెబ్బతినే విధంగా అభ్యంతరకర పోస్టులు పెట్టి అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అట్టి పోస్టులను చూసినవెంటనే ప్రతిస్పందించకుండా, సంయమనం పాటిస్తూ.. అట్టి పోస్టుల్లో నిజని జాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని



సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారి పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గతంలో ఎన్నడు జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎలాంటి సంఘటనలు జరగలేదని, ఇదే సంస్కృతిని కోనసాగిస్తూ ఈ సారి కూడా శాంతియుతంగా పండు గలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు, మత పెద్దలు సహకరించాలని కోరారు. ఈ సంవత్సరం నూతనంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులకు తప్పకుండా తెలియజేయాలని సూచించారు. మండపం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపే అవకాశం ఉంటుందని పోలీస్ గస్తీ నిర్వహిస్తామని తెలిపారు. గణేష్ మండపాల వద్ద బాధ్యత కలిగిన నిర్వహణ కమిటీ సభ్యులు, సీసీ కెమెరా ఏర్పాటు, షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల నిర్వాహకులు పాటించాల్సిన పలు నియమాలను వారికి తెలియజేశారు. గణేష్ నిర్వహణ సభ్యులు పోలీసులకు సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని అన్నారు. ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ పండగలను కుల మతాలకు అతీతంగా జరుపుకోవడం అనాధిగా వస్తోందనీ, ఆ సంప్రదాయాన్ని అలాగే కొనసాగిస్తూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ముఖ్యంగా వీధి దీపాలు, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడంతో పాటు విద్యుత్ శాఖ నేతృత్వంలో శిథిలావస్థలో ఉన్న కరెంట్ పోల్స్‌ను మార్చడం, పట్టణంలోని ఇనుప స్తంభాలను తొలగించేలా అవసరమైన అన్ని రకాలుగా జాగ్రత్త చర్యలు తీసుకుంటామని చెప్పారు. గద్వాల్ పట్టణములో మండపాల దగ్గర పారిశుద్య కార్మికులతో పరిసర ప్రాంతాల్లో పరిశుభ్ర వాతావరణం ఉండేటట్లు చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు శ్రీకాంత్, షుకూరు లు , ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్, గద్వాల్ పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ,కౌన్సిలర్లు, వివిధ మతాల పెద్దలు, గణేష్ మండపాల నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి..

ధరూర్ : మండలంలోని నెట్టెంపాడు గ్రామ ఉప-సర్పంచ్ ఖడెం శివ న్న, అంజి, నాగరాజులను పార్టీలోకి ఆహ్వానించిన జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య , ధరూర్ మండలం నెట్టెంపాడు గ్రామం బీఆర్ఎస్ నుంచి తాలూకా కోఆర్డినేటర్ జెడ్పీ చైర్ పర్సన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు ఆంజనేయులు , శివన్న పేర్కొన్నారు.





బీఆర్ఎస్‌లో చేరిక..

- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె.టి దొడ్డి మండల పరిధిలోని సుల్తానాపురం చెందిన బీజేపీ, బీ.ఎల్.ఎఫ్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు ఆ పార్టీ విడిచి తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే నాయకత్వాన్ని బలపరుచుటకు బీఆర్ఎస్ గ్రామ నాయకులు వీరేష్ ,మల్లికార్జున్ ,శేఖర్ , గుండన్న , నాగిరెడ్డి, యంకప్ప ఆధ్వర్యంలో పెద్ద నర్సింహులు రాజు, దుబ్బ రెడ్డి, భీమేష్ సోటన్న, గోవిందు, రంగస్వామి, నర్సింహులు పాటు 50మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డివారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు. వీరితోపాటు జంబయ్య , భీమేష్ పటేలు రఘు నర్సింహులు , అశోక్ , సట్టి నర్సింహులు , గజేంద్ర నాగేష్ , చిన్న నర్సప్ప, భీమేష్ రాజు, నరేష్, భీంసేన, కృష్ణ కర్రెప్ప మల్లికార్జున్, నారాయణలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బజారి, శేఖర్, గుందన్న,వీరేష్, మల్లికార్జున్, నాగిరెడ్డి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



అలంపూర్ : తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవంను ఆదివారం అలంపూర్ మున్సిపల్ కార్యాలయంలో, గాంధీ చౌక్ నందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటెష్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న బ్రిటిష్ వారిపాలన అంతమై స్వాతంత్రం వచ్చిందని, హైద్రాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను సర్వ స్వతంత్రుడిగా ప్రకటించుకుని హైదారాబాద్ ను ఇండియాలో కలవకుండా చేశాడని గుర్తు చేశారు. సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరెకంగా స్టేట్ కాంగ్రెస్ , కమ్యూనిస్టు పార్టీ, ఆర్య సమాజ్ వంటి పార్టీలు పోరాటాలు నిర్వహించాయని, రావినారాయణరెడ్డి, చంద్రరాజేశ్వరరావు, మల్లుస్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, ధర్మభిక్షం, మాడపాటి హనుమంతరావు, దాశరథి, కాళోజీ, షోయబుల్లఖాన్ , సురవరం ప్రతాపరెడ్డి, చాకలి ఐలమ్మ తదితరులు తెలంగాణ విముక్తికోసం అనేక పోరాటాలు చేశారన్నారు. సెప్టెంబర్ 17 న నవాబు లొంగిపోయి హైద్రాబాద్‌ను భారత్ లో విలీనం చేశారని అన్నారు. అలంపూర్ పట్టణంలో ప్రజలంతా లౌకిక తత్వంతో మెలగాలని, అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ ఇంతియాజ్, కోఆప్షన్ సభ్యులు అల్లబకస్, నాయకులు షేక్ ఉసేన్, మద్దిలేటి, దేవరాజు, మున్సిపల్ సిబ్బంది నారాయణ, షరీఫ్, రామాంజనేయులు, మద్దిలేటి, ఆంజనేయులు, సుప్రియగారు, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు తప్పనిసరి : ఎస్సై

ఉండవల్లి : వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వినాయక మండపాల నిర్వాహకులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ బాలరాజు ఆదివారం ఒక ప్రటకలో పేర్కొన్నారు. వినాయకుని విగ్రహాల ఏర్పాటు కోసం ఆన్లైన్లో నమోదు చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు అందజేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విగ్రహాల ఏర్పాటు శాంతిభద్రతల పర్యవేక్షణ ఎటువంటి సమస్యలు లేకుండా శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకునేందుకు తగుచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు.. మట్టి విగ్రహాల ఏర్పాటు కోసం కృషి చేయాలని కోరారు.

కాంగ్రెస్ జయభేరి సభకు తరలిన నాయకులు

పెద్దకొత్తపల్లి : మండలంలోని పలు గ్రామాల నుంచి ఆదివారం హైదరాబాదులోని తుక్కుగుడాలో జరిగే జయ భేరి బహిరంగ సభకు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ నాగమ్మ కురుమయ్య, ఎంపీటీసీ ఖాజా ఆధ్వర్యంలో, పెదమాళ్లపల్లి సర్పంచ్ మానస విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజురెడ్డి ఆధ్వర్యంలో, మండల కేంద్రం నుంచి తాలూకా మైనార్టీ సెల్ అధ్యక్షులు బాలపీరు ,సయ్యద్ ఆధ్వర్యంలో ,చేన్నపురావుపల్లి గ్రామం నుంచి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గులాం రసూల్, వెంకటస్వామి ఆధ్వర్యంలో, చిన్న కార్పాముల గ్రామం నుంచి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ,అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే జయభేరి బహిరంగ సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.

ఎమ్మెల్యేకు సన్మానం

కొల్లాపూర్ : హార్టీకల్చర్ డిప్లమ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజ్, బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కొల్లాపూర్‌కు మంజూరు చేయించిన ఎమ్మెల్యేను కొల్లాపూర్ లోని పలు ఉపాధ్యాయ సంఘాలు కలిసి ఆదివారం అభినందనలు తెలుపుతూ సన్మానించారు. విద్యాపరంగా వెనుకబడిన కొల్లాపూర్‌కు కన్వీనర్ కోటా ద్వారా భర్తీ కాబడే రెండు కాలేజ్ లు హార్టి కల్చర్ డిప్లమో కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజీ , బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కొల్లాపూర్ కు రానుండడంతో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపా ధ్యాయులు వెంకట్ స్వామి గౌడ్ ,పీ.అర్.టీ. యూ పక్షాన శ్రీ కే. ఈశ్వరయ్య ,అర్జున్ గౌడ్ సార్, సీవి రావు శ్రీకాంత్, పోట్లపల్లి నాగరాజు, శాలయ్య ,బషీర్ అహ్మద్, యూ.టీ.ఎఫ్ పక్షాన బీ. నారాయణ ఖుర్షిద్ మహెమూద్ బజీర్ గఫూర్,శంకర్ ,శ్రీరామ్ నాయక్,రబ్బానీ పాషా,మహేష్,మూర్తి నాయక్, బాలాజీ, నారాయణ, ఈశ్వర్, కురుమయ, తపస్ పక్షాన నరేందర్ రెడ్డి, సతీష్, వ్యాయామ ఉపాధ్యాయుల పక్షాన రంగినేని శ్రీధర్,లక్ష్మి రాధ కృష్ణ,ప్రతాప్ సింగ్, జయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వినాయక చవితి

- కొలువుదీరనున్న గణనాథులు

నర్వ : భక్తిశ్రద్ధలతో భక్తులు అధిక సంఖ్యలో కొలిచే వినాయక చవితి పండుగను సోమవారం ఘనంగా జరుపుకోనున్నారు. శ్రావణ మాసం ముగింపు అనంతరం వచ్చే అతిపెద్ద పండుగలలో వినాయక చవితి ఒక్కటి. ఈ పండుగ ఊరూవాడ,పల్లె పట్టణం అనే తేడా లేకుండా ప్రతీ ఒక్కరూ జరుపుకుంటారు. ముఖ్యంగా ఎన్నో పేర్లతో పిలుచుకునే వినాయకున్ని ప్రతిష్ఠించే నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. రోజుకో నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. వినాయక చవితి పర్వదినా న్ని పురస్కరించుకుని గణనాథుడు మండపాల్లో కొలువు దీరను న్నాడు. అయితే భక్తులు వినాయకున్ని ప్రతిష్ఠిం చేందుకు మార్కెట్‌లో విఘ్నేశ్వరుని ప్రతిమలను కొనుగోలు చేసేందుకు పెద్దఎత్తున పట్టణాలకు తరలివెళ్లి వినాయకుడి ప్రతిమలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో పట్టణాల్లో ఎటుచూసినా వినాయక విగ్రహాలు, భక్తులు పూజా సామగ్రి కొనుగోళ్లతో సందడిగా మారింది. ఇప్పటికే యువత, భక్తులు పెద్దఎత్తున ప్రత్యేక హంగులు, విద్యుత్ కాంతులతో మండపాలను సిద్ధం చేశారు.

ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం



నారాయణపేట టౌన్ : జాతీయ సమైక్యతా దినోత్స వేడుకలను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమ రులకు ఘన నివాళులర్పించారు . నారాయణపేట చేనేత వస్త్రాలకు ప్రసిద్ధిగా ంచిందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు.9 ఏళ్ల అనతి కాలంలోనే ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానీ సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని అన్నారు.రైతుబంధు, రైతు బీమా , ఉచిత విద్యుత్, చేనేత కార్మికుల సంక్షేమం చేపట్టిందన్నారు. పల్లె ప్రగతి పట్టణ ప్రగతి ద్వారా కనీస అవసరాలు తీర్చిందని పేర్కొన్నారు. అన్ని విధాల పింఛన్లు అమలు చేసి అందరిని ఆదుకుంటుందని అన్నారు. నారాయణపేటలో రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తుందని తెలిపారు. చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్స్ రిజర్వాయర్ పనులు పూర్తిచేసి నీరు నింపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ కే. వనజ ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్, కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, మక్తల్ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, అదనపు ఎస్పీ నాగేంద్రుడు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17ను .. విమోచన దినంగా ప్రకటించాలి



ఊట్కూర్ : సెప్టెంబర్ 17న విమోచన దినంగా ప్రకటించాలని బిజ్వార్ గ్రామ 11వ బూత్ కమిటీ అధ్యక్షులు అశోక్ కుమార్ డిమాండ్ చేశారు ఆదివారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాతో గ్రామ పురవీధుల గుండాబైక్ ర్యాలీ నిర్వహించారు . అనంతరం వివేకానంద విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, సీనియర్ నాయకులు రాజప్ప దోరోళ్ల కృష్ణయ్య ఆంజనేయులుగౌడ్ , మహేష్‌గౌడ్, వెంకటప్ప , ఉప్పు రాజు , మాదారం తిరుమలయ్య రఘు, నరేష్ , బాలచందర్ , కృష్ణయ్య , తులసీదాస్ , చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మాటికీ విద్రోహమే ..

- సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా



ఊట్కూర్ : సెప్టెంబర్ 17 విలీనం విమోచన కాదు ముమ్మాటికి విద్రోహమే అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి సలీం నాయకులు వెంకట్ రెడ్డి , సిద్దు, గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బిజ్వార్ లో సీపీఐ ఎంఎల్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 విద్రోహ దినం గా గ్రామంలోని వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. భగత్ సింగ్ చౌరస్తాలో పార్టీ గ్రామ నాయకులు గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రజల విజయాలకు జరిగినది విద్రోహమే. నిజాం పటేల్ నెహ్రూ సైన్యం ప్రజలపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించిందని, నిజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాడిన 3000 మంది పోరాటయోధులను వేంటాడారన్నారు. కమ్యూనిస్టు నాయకుల కార్యకర్తలపై ప్రజల ప్రాణాలను ఊచకోత సైనిక చర్య తో అణిచివేశారన్నారు. దున్నే వాడికి భూమి కావాలని గ్రామాల్లో భూస్వాములు పటేల్ పట్వారిల వెట్టి చాకిరి,నిజాం ప్రభువుల దోపిడీ ఆగడాలను తుదముట్టించారని అన్నారు. తెలంగాణలో భూస్వాములు జాగిర్దారులు జమీందారులు నిజాం వ్యతిరేకంగా ప్రజలు పోరాడి 10 లక్షల ఎకరాలను భూములు పంచారని, మూడువేల గ్రామాలను విముక్తి చేశారన్నారు. సాయిధ రైతాంగ పోరాటం దాటికి తట్టుకోలేక పటేల్ పట్వారిలో భూస్వాములు గ్రామాలు విడిచి పట్నాలకు పారిపోయారన్నారు. నిజాం ఓటమి తప్పదని గ్రహించి మూడు రోజుల్లో పటేల్ సైన్యంతో లొంగిపోయి రాజి ఒప్పందం చేసుకున్నారన్నారు. మిలటరీ సైనిక చర్యతో ప్రజలకు విద్రోహం తలపెట్టారని, అందుకే ఇది విలీనం కాదు విమోచన కాదు తెలంగాణ ప్రజలకు జరిగిన విద్రోహమేనని పేర్కొన్నారు. నేడు కొన్ని రాజకీయ పార్టీలు చరిత్రను వక్రీకరించి మతకోణంలో చూస్తున్నారని పేర్కొన్నారు. చరిత్రను ఎటు చూసినా పోరాడింది కమ్యూనిస్టులని వారి త్యాగాలను గుర్తించాలని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో పేదలు, దళితులకు భూములు, నిధులు, నీళ్ల, నియామకాలు అందరికీ దక్కలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు దొరల లక్ష్మణ, తిరుపతి తోక ప్రజా సంఘాల నాయకులు కథలప్ప పిరికి హనుమన్న మాదారం నరసింహులు ఎస్ ఆంజనేయులు బీ. రాజు , లోట్టి గోవిందు , కే. ఆశప్ప , మహేందర్ గౌడ్, గుయ్యాలి రవి, పరుశురాం, అంజప్ప పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ..25 గొర్రెపిల్లలు మృతి



ఊట్కూర్ : కుక్కల దాడిలో 25 గొర్రెపిల్లల మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సమస్త పూర్ గ్రామ రోడ్డుకు చోటు చేసుకుంది. మృతి చెందిన మేక పిల్లల యజమాని తెలిపిన వివరాల ప్రకారం.. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన గడ్డంరాజు కు చెందిన 25 గొర్రె పిల్లలపై కుక్కలు దాడి చేయడంతో మృతి చెందాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యజమాని గడ్డం రాజుతో కలిసి మాదసి కర్వ ఉట్కూరు మండల అధ్యక్షుడు(పెద్దపొర్ల) కార్వ లింగప్ప మాట్లాడుతూ సమస్తపూర్ రోడ్డుకు కుక్కలు 25 మేక పిల్లలపై దాడి చేసి కొరకటంతో మృతి చెందాయని తెలిపారు. దీంతో దాదాపు రూ. లక్ష 85 వేలు నష్టం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నారాయణపేటటౌన్ / ఊట్కూర్ : తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సీఐటీయూ గౌరవ అధ్యక్షులు జి. వెంకటరామరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జోషి మాట్లాడుతూ అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నారన్నారు. అలాగే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని సీఐ టీయూ జిల్లా కన్వీనర్ గోవిందరాజ్ , ఏఐటీయూసీ జిల్లా నాయకులు నరసింహ అన్నారు. మక్తల్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమి టీ పిలుపులో భాగంగా మక్తల్ నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాల్లో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ గత ఆరు రోజుల నుంచి నిరవధిక సమ్మె కొనసాగుతున్నది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేయటం జరుగుతుందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం గత ఆగస్టు 18న శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ యూనియన్ తో చర్చలు జరిగినప్పుడు 28 డిమాండ్‌లను ముందు పెట్టడం జరిగిందన్నారు.వీటికి స్పందించి మంత్రి కొన్నింటి మాత్రమే అంగీక రించి రిటర్మెంట్ బెనిఫిట్ మీరు పెట్టిన డిమాండ్ ప్రకారం అంగీకరిస్తామని చెప్పి, కనీస వేతనం 30శాతం కన్నా ఈ సారి మెరుగైన పీఆర్సీ ప్రకటిస్తామని చెప్పి మాట్లాడడం జరిగిందన్నారు.. తీరా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటిస్తూ అంగన్వాడీ టీచర్లకు 1 లక్ష హెల్పర్లకు రూ.50, 000,మినీ వర్కర్లకు రూ. 50,000 రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటిస్తూ అట్లాగే దహన సంస్కరణల కోసం టీచర్లకు రూ.20,000 వేలు, హెల్పర్లకు, మినీ వర్కర్లకు రూ.10, 000 వేలు ప్రకటించారన్నారు.కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల మక్తల్ ప్రాజెక్టు అధ్యక్షురాలు డీ విజయలక్ష్మి , ప్రధాన కార్యదర్శి వనజ, సునీత,యశోద, లక్ష్మిజయమ్మ ఎస్. భాగ్యలక్ష్మి జిల్లా కమిటీ మెంబర్ రాధిక, మణెమ్మ, రాజేశ్వరి, శ్రీలత, సుజాత, రామేశ్వరి, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటటౌన్‌లో..



ఊట్కూర్‌లో..

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్



కొల్లాపూర్ : అంగన్వాడీలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. ఆ సందర్భంగా పెంట్లవెల్లి మండల కేంద్రంలో అంగన్వాడీలతో కలిసి ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు రోజుల నుంచి సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి టీచర్ కు 1500 ఆయాకు 750 రూపాయలు పెంచిన నేటికీ ఎం దుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26,000 చెల్లించాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాటిటి చెల్లించాలని పని భారం తగ్గించాలని సుదీర్ఘకాలంగా అంగన్వాడీలు పోరాటం నిర్వహిస్తున్న ప్రభుత్వం తాతకాలికంగా కొద్ది మేర వేతనాలు పెంచి రిటర్మెంట్ బెనిఫిట్స్ తూ తూ మంత్రంగా చెల్లించడం అంగన్వాడీలను మోసం చేయడమేనని విమర్శించారు.. అదేవిధంగా టీచర్లకు 10 లక్షలు ఇవ్వాలని ఐదు లక్షలు హెల్పర్లకు పెన్షన్ ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా మినీ సెంటర్ ను మెయిన్ సెంటర్‌గా గుర్తించాలని తదితర డిమాండ్స్ అన్నింటిని పరిష్కరించాలని గతంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. తక్కువ వేతనం ఇచ్చి ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల పనులు చేస్తూ అంగన్వాడీలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. మరొకవైపు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి అంగన్వాడీ సెంటర్లలో మూసివేసే దానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వం 100శాతం నిధులు కేటాయిస్తే ఇప్పుడు వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కేవలం 60శాతం నిధులను కేటాయిస్తూ మొత్తం అంగన్వాడీ వ్యవస్థను విచ్చిన్నం చేసిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా తెలంగాణకేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2017 నుంచి కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు . సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెక్టార్ కార్యదర్శి రమాదేవి, సువర్ణ, గోవిందమ్మ పద్మ, వరలక్ష్మి, పుష్పలత, నాగలక్ష్మి, వెంకటమ్మ, మండలంలోని టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు

- సీపీఐ(ఎం) రాష్ట్ర నేత అరుణ జ్యోతి



నారాయణపేటటౌన్ : నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పీడనకు , దోపిడీనకు గురైనా ప్రజలు భూమి, భుక్తి కోసం, సాయుధులై పోరాడారని సీఎం(ఎం) రాష్ట్ర నాయకురాలు అరుణజ్యోతి అన్నారు. ఆదివారం కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ సభకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ అధ్య క్షత వహించారు. ముఖ్య వక్తగా సీపీఐ(ఎం) రాష్ట్ర నేత అరుణ జ్యోతి హాజరై ప్రసంగించారు. వెట్టి చాకిరీ.. విముక్తి కోసం సామాన్యులు సైతం పోరా డార న్నారు. దోపిడీ చేస్తున్న దొర గడియలపై కమ్యూనిస్టుల సహకారం తో ప్రజలు తిరుగుబాటు చేశారని గుర్తు చేశారు. కమ్యూనిస్టులదే తెలంగాణ రైతాంగ సాయు ధ పోరాట వారసత్వం అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దోపిడి చేస్తున్నా రాజుపై జరిగిన యుద్ధమే తప్ప మత కొట్లాట కుల కొట్లాటలు కాదని తెలిపారు. రాజు ముస్లిం అయినప్పటికీ ముస్లిం రాజుకు వత్తాసు పలికింది హిందువులైన రెడ్డిలు కర్ణములేనని తెలిపారు. ఈ వీరోచిత పోరాటంలో షేక్ బందగి అనే ముస్లిం యువకుడు బలైన ఘటన మనం చూస్తామని తెలిపారు. చాకలి ఐలమ్మ వీరోచితమైన పోరాటం చేసిందని తెలిపారు.ప్రజలను పీడిస్తున్నా దేశంకు 40 వేల ఎకరాల భూస్వామి రామ చంద్రారెడ్డి పై కమ్యూనిస్టు నేత భీంరెడ్డి నరసింహారెడ్డి వారి దళం సహకారంతో చాకలి అయిలమ్మ వీరోచితంగా పోరాడి గడి నుంచి దొరను తరిమినట్లు తెలిపారు. అలాగే సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి మాట్లాడారు. సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజిలయ్య గౌడ్,బాల్ రామ్, సీపీఐ(ఎం) నాయకులు జోషి, కాశప్ప, దస్తప్ప, శివకుమార్, బొమ్మనుపాడ్ బల్ రామ్, హనుమంతు, ప్రకాష్, శంకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటంతో బీజేపీ, బీఆర్ఎస్‌లకు సంబంధంలేదు : సీపీఐ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బీజేపీ, బీఆర్ఎస్ లకు సాయుధ పోరాటంతో సంబంధం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో టీఎన్‌జీఓ భవన్ లో జరిగిన సాయుధ పోరాట వార్షికోత్సవం సెమినార్ రైతు సంఘం అధ్యక్షులు గోపాల్ రావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఆంజనేయులు తో పాటు అఖిల పక్ష ప్రజాసంఘాల జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీఐ తెలంగాణ సాయుధ పోరాట యోధులును స్మరించుకొని వారి పోరాటాలను త్యాగాలను కొనియాడారు. సయుధ పోరాటంతో సంబంధం లేని బీజేపీ బీఆర్ఎస్‌లు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం గగ్గోలు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. భూమి, భుక్తి , వెట్టి చాకిరీ విముక్తి కోసం.. దున్నేవాడికె భూమికావాలని నిజాం రాచరిక, దొరలు, దేశ్ ముఖ్ లకు, భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన ఈ పోరాటం వేలాది గ్రామాలను విముక్తి చేయడమేకాకుండా 10లక్షల ఎకరాల భూమి ని పెదలకు పంచి ప్రపంచ చరిత్రలోనే గొప్ప పోరాటంగా నిలిచిందని స్పష్టం చేశారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో మగ్దూం మైనుద్దీన్, రావి నారాయణరెడ్డి, బద్దెమెల్లారెడ్డి ల ఆధ్వర్యంలో సాయుధ గేరిళ్ల శిక్షణ ఇచ్చి తుపాకులు పట్టుకొని కాశీం రాజ్వీ రజాకార్ల సైన్యాలను తరిమి తరిమి కొట్టారని అన్నారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య , సోయబుల్లా ఖాన్ పోరాటం స్పూర్తి దయాకమైనదని పేర్కొన్నారు. 4500వేల మంది కమ్యూనిస్టులు రక్తతర్పణ తో వీరమరణం పొందితే గాని నిజాం లొంగలేదని, పైగా సాయుధ పోరాటానికి బయపడి భారత్ సైన్యం కూడా కమ్యూనిస్టు సాయుధ పోరాట యోధుల పైనే దాడులకు పాల్పడటం అంటే ఈ తిరుగుబాటును జీర్ణించుకోలేకనే భూస్వాముల పక్షాన నిలిచి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. ఆనా టి కౌలు దారి చట్టాన్ని ఈపోరాటం ద్వారానే సాధించుకోవడం జరిగిందని తెలిపారు, పోరాటం మూలంగానే ప్రజలకు దోపిడీ, పీడనల నుంచి విముక్తి కలిగిందన్నరు. నిజాం పాలనలో భూములన్నీ దొరలు,జాగీర్దార్లు, జమీందార్ల చేతుల్లో ఉండేవని,సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధంలేని బీజేపీ వాస్తవ చరిత్రను వక్రీకరిస్తోందని, ఇది హిందు- ముస్లిం ల మధ్య జరిగిన పోరాటంగా పేర్కొనటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజలు అధిక ధరలు, నిరుద్యోగం,రైతులకు మద్దతు ధర, రాజ్యాంగ పరిరక్షణ,మహిళా రిజర్వేషన్లు, విద్యవైద్యం,ఉపాధి అవకాశాలపై పోరాటాలు సాగించాలని కోరారు. వెట్టిచాకిరీ నుండి విముక్తి కల్పించడం కోసం ఆనాడు నిజాం నవాబును తరిమికొట్టిన స్ఫూర్తితో దేశంలో నియంతృత్వ పాలన సాగిస్తున్న మోడీని గద్దె దించేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. నిజాం లొంగిపోయేలా పోరాడిన కమ్యూనిస్టుల త్యాగాలను గుర్తించకుండా బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి పార్టీలు తామేదో చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది బలిదానంతో తెలంగాణ విముక్తి అయిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగాప్రజలంతా ఉద్యమాలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగర్ దొడ్డి వెంకట్రాములు, జేఏసీ న్యాయవాది మధుసూదన్ బాబు, పాలమూరు అధ్యయన వేదిక ఇక్బాల్ పాషా, వైఎస్సార్ టీపీ టీపీఫ్ ప్రభాకర్, రహిమాన్, పౌర హక్కుల సంఘం నాయకులు సుభాన్, ఎస్సీ, ఎస్టీ ఐక్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు అర్. మోహన్ తదితరులు పాల్గొని మాట్లాడారు. కళాకారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డ్, జీవన్ తమ పాటలతో అలరించారు. ఈ కార్యక్రమం లో సీపీఐ గద్వాల, అలంపూర్ నియోజకవర్గంఇన్‌చార్జిలు పెద్దబాబు, వినోద్, రంగన్న, ఆశన్న హమాలీ సంఘాలు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ప్రవీణ్, భీమేష్, సీపీఐ కర్రెప్ప తదితరులు పాల్గొన్నారు.



గౌడ మండల సంఘం ఎన్నిక

క్రిష్టా : గౌడ సంఘం మండల కార్యవర్గ సభ్యులను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని టైరోడ్ వద్ద ఆదివారం గౌడ సంఘం సమావేశం నిర్వహించారు. మండల నూతన గౌడ సంఘను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఉసేనప్ప గౌడ్, ఉపాధ్యక్షుడిగా, సాబుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా, రాఘవేందర్ గౌడ్, కోశాధికారిగా సుదర్శన్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మనోహర్ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ గౌడ బిడ్డలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని సంఘం సభ్యులకు సూచించారు. ఇంతకుముందు మనం భరించిన కష్టాలను మన పిల్లలకు వద్దని, వారిని ఉన్నత చదువులు చదివించి, ఉజ్వల భవిష్యత్ కల్పించాలని సూచించారు. గౌడ బిడ్డలు అందరు సమిష్టిగా ఉండి, ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా పని చేయాలన్నారు. సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి భరత్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజశేఖర్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్, సోమశేఖర్, సురేష్ గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సభకు తరలిన నాయకులు



మరికల్ : తుక్కుగూడలో ఆదివారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ బహిరంగ సభకు మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు బయలు దేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెలగంధి వీరన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ సభకు కార్యకర్తలతో బయలుదేరారు .ఈ కార్యక్రమానికి ఓబీసీ జిల్లా చైర్మన్ గొల్ల కృష్ణయ్య, కె హరీష్, జంగిడి అంజనేయులు, జంగిడి రవి, జంగిడి యాదయ్య టైసన్ రఘు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుప చెన్నయ , మైభు, బీసీ మండల అధ్యక్షులు పీ.సత్యన్న తదితరులు మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు.

ఊట్కూర్ : హైదరాబాదులో జరిగే విజయ బేరి సభకు మండలం



నుంచి ప్రత్యేక వాహనంలో కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు , కార్యకర్తలు, అభిమానులు బయలుదేరారు.

క్రిష్టా : హైదరాబాదులోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాగర్జన భారీ బహిరంగ సభకు ఆదివారం మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో అధికారమే లక్ష్యంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని, సభలో అగ్ర నాయకులు సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే 6 గ్యారెంటీలను తెలంగాణ ప్రజలకు ప్రకటిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రాజప్ప గౌడ, అంజనేయులు గౌడ్, లక్ష్మీనారాయణ, సంతోష్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి గౌడ, శివకుమార్, రాకేష్, మహేష్, దేవేంద్రప్ప తదితరు నాయకులు ఉన్నారు.

